


హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వాస్పత్రి ఎదురుగా ఆదివారం వీచిన ఈదురుగాలులకు కుర్చీ కరెంట్ స్తంభంపై పడింది. స్తంభంపై కుర్చీ కూర్చున్న దృశ్యాన్ని పలువురు వీక్షించారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

సోమవారం 24 ఏప్రిల్ 2023



నిత్యనూతన మార్గదర్శకం మార్క్సిజం

• మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

దోపిడీ, పీడనల నుండి మానవ జాతిని విముక్తి చేసేందుకు ఈ భూమండలంపై ఆవిష్కరించబడిన గొప్ప శాస్త్రీయ సిద్ధాంతం మార్క్సిజమని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో పట్టణ కమిటీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపదలకు మూలం శ్రమ అని, చరిత్ర పురోగతికి పరస్పర విరుద్ధ శక్తుల ఘర్షణే కారణమని, చరిత్రను నిర్మించేది ప్రజలేనన్నారు. ప్రస్తుత దశలో కార్మికవర్గ ప్రత్యేకత, దాని నాయకత్వ శక్తిని ప్రకటించి, రానున్న సమసమాజ నిర్మాణానికి మార్క్స్, ఎంగెల్స్‌లు సిద్ధాంత పునాది వేశారని చెప్పారు. ఆ ఆత్యున్నత మేధో సిద్ధాంతాన్ని ఆచరణ సాధ్యం చేసిన విప్లవ సారధుల ఆశయ సాధన కోసం ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో మితవాద శక్తులు రాజ్యాధికారాన్ని స్వాధీనం



చేసుకొని పెట్టుబడిదారీ ప్రజాస్వామ్య వ్యవస్థలను,విలువలను ధ్వంసం చేస్తున్నాయని, ఈ ఆధునిక కాలంలో ప్రాచీనకాలం నాటి మత విశ్వాసాలను, మూఢాచారాలను అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నాయని, దేశ చరిత్రను వక్రీకరిస్తు విశ్వవిద్యాలయాల్లో మూఢత్వాన్ని బోధించే పాఠ్యాంశాలను చేరుస్తున్నారని బీజేపీ విధానాన్ని విమర్శించారు. భారతదేశంలోని భిన్న సంస్కృతులు, ఆచారాలు, భాషలు, జాతులన్నింటి మీద దాడి చేస్తున్న ఆయన వారు పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ సైద్ధాంతిక, రాజకీయ శక్తిగా ప్రజల ముందు నిలిచి, ప్రజలను సమీకరించి, పోరాడాల్సిన చారిత్రక కర్తవ్యం నేటి కమ్యూనిస్టు ఉద్యమంపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సీనియర్ నాయకులను జగదీష్ చంద్ర, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, మల్లు గౌతంరెడ్డి, భావండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, రాగిరెడ్డి మంగారెడ్డి, రెమడాల పరశురాములు, వరలక్ష్మి, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, సత్యనారాయణరావు, రామచంద్రు, ఊర్మిళ, కరి మున్నిసా తదితరులు పాల్గొన్నారు.



దళితబంధు పథకంలో ఆర్థిక అసమానతలకు చెక్

• రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

దళితబంధు పథకంతో ఆర్థిక అసమానతలకు చెక్ పెట్టాలి అన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం అని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న సాహసోపేత నిర్ణయంగా దళితబంధుపథకాన్ని ఆయన అభివర్ణించారు. ఎన్ని ప్రతిబంధకాలు వచ్చినా వెనక్కి తగ్గేదే లే... అంటూ ఆయన తేల్చిచెప్పారు.ఆదివారం స్థానిక అంతటి విజయ్‌ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన మాలమహానాడు ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు.కుల రహిత సమాజ నిర్మాణం కోసం కలలు కన్న మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.అంబేద్కర్ అందరి వాడని,ఏ ఒక్కరికో పరిమితం చేయడం తగదన్నారు.అంబేద్కర్ భవనాలు అందరివి అని,తాజాగా రూ.4 కోట్లతో నిర్మిస్తున్న అంబేద్కర్ వికాస కేంద్రం అందరి కోసమన్నది ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.చదువు జీవితాల్లో వెలుగు నింపుతుందని, అందరికి చదువు అన్నదే అంబెద్కర్ మహాశయుడి ఆశయ సాధన మన్నారు.ఆ ఆశయ సాధనలో భాగమే ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిదన్నరేండ్లలో కార్పొరేట్ విద్యను తలదన్నే రీతిలో 1000 కి పైగా గురుకులాలు ఏర్పాటు చేసిందన్నారు.అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ఆక్షరం పొల్లు పోకుండా అక్షర రూపం ఇస్తున్న ఘనత ముమ్మాటికి ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు.

భూమిని నమ్ముకున్న వారు ఎప్పటికీ నష్టపోరు



• బిగ్‌బాస్ ఫేమ్ శివజ్యోతి

• ఎన్‌బీవై స్మార్ట్ సిటీ ప్రారంభం

నవతెలంగాణ-చౌటుప్పల్

భూమిని నమ్ముకొని కొనుగోలు చేసిన వారు ఎప్పటికీ నష్టపోరని బిగ్‌బాస్ ఫేమ్ శివజ్యోతి అన్నారు.ఆదివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఎన్‌బీవై స్మార్ట్ సిటీ హెచ్‌ఎండీఏ వెంచర్‌ను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.జ్యోతి ప్రజ్వలన చేశారు. వెంచర్ యాజమాన్యంతో కలిసి బ్రోచర్లు ఆవిష్కరించారు. అనంతరం శివజ్యోతి మాట్లాడారు. ఎన్‌బీవై స్మార్ట్ సిటీ యాజమాన్యం 14 ఏండ్ల నుంచి 8 హెచ్‌ఎండీఏ వెంచర్లు చేసి విజయవంతమయ్యారని తెలిపారు.అన్ని సౌకర్యాలు అన్ని హంగులతో వెంచర్లు ఏర్పాటుచేశారని పేర్కొన్నారు. ఇక్కడ పది ఎకరాల్లో తొమ్మిదో వెంచర్‌ను తాను ప్రారంభించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.భూమిపై పెట్టుబడి పెడితే ఎంతో లాభం వస్తుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ భూమిపై పెట్టుబడి పెట్టి లాభాలు పొందాలని సూచించారు. రానున్న రోజుల్లో ఇక్కడ భూమి విలువ చాలా రెట్లు పెరుగుతుందన్నారు. వెంచర్‌లో మొదటగా ప్లాట్ కొనుగోలు చేసిన వారికి ఆమె బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా వెంచర్ యాజమాన్యం శివజ్యోతికి పూలబొకే అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్‌బీవై చైర్మెన్ నల్లవెల్లి భిక్షపతియాదవ్, కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, మేనేజింగ్ పార్టనర్స్ చల్లా కరుణాకర్‌రెడ్డి, సామ తిరుమల్‌రెడ్డి, యోగేశ్వర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, మల్లేశ్‌యాదవ్, నర్సింహాయాదవ్, అంజనేయులు



యాదవ్, అభిలాష్‌యాదవ్, గుండెబోయిన శ్రీశైలంయాదవ్, అయిలేశ్‌యాదవ్, నాయకులు పాశం సంజయ్‌బాబు, కానుగు బాలరాజు, బత్తుల శంకర్, దుబ్బాక శశిధర్‌రెడ్డి, గుండెబోయిన వెంకటేశ్, ఉడుత శ్రీశైలం, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రజలు పాల్గొన్నారు.



ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు

మే ఒకటో తేదీన ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ప్రతి గ్రామంలో వాడవాడనా జెండా పండుగ వాతావరణంతో కార్మిక, కర్షక, కూలీలు ఐక్యతతో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు. ఆదివారం మండలంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కొట్లాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ వ్యవస్థలకు కొమ్ముగాసే విధంగా పాలన కొనసాగిస్తున్నాదని విమర్శించారు. ఎర్రజెండా పేద ప్రజల అండగా నిలబడుతుందన్నారు. ఎర్రజెండా పక్షాన ఎంతోమంది కార్మికులు, కర్షకుల, అమరవీరుల ఆశయాల కోసం రానున్న రోజుల్లో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మిర్యాల భరత్, సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, యాసరాని శ్రీను, నారగోని నరసింహ, పగడాల కాంతయ్య, వేముల లింగస్వామి, యాట యాదయ్య, ఎట్టయ్య సత్తయ్య, బోడ రాములు, యాట రాజు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

అకాలవర్షం-అపారనష్టం

నవతెలంగాణ-తుంగతుర్తి



తుంగతుర్తి మండలంలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడుతూ మరొక ప్రక్క ఉదయం పూట ఎండలు కొడుతూ తీరా సాయంత్రం చిన్నచిన్నగా ఈదురుగాళ్ళ వీస్తూ..... ఉద్రిక్తమై ...50 ఏండ్ల చెట్లు ఊగుతూ గ్రామాల్లోని ప్రజలు ఒకపక్క పిడుగు శబ్దాలకు మరొక పక్క ఈదురు గాళ్ళతో వర్షం పడుతూ ఉండగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తమ ధాన్యం నిలువలకు, పైకప్పులు కప్పుకోలేక వర్షంలో తడుస్తూ నరకయాతన అనుభవిస్తున్నారు.శనివారం రాత్రి కురిసిన వర్షంతో దేవునిగుట్ట తండ, వెలుగుపల్లి సొసైటీ కేంద్రాల వద్ద రైతులు పోసుకున్న ధాన్యం మొత్తం వర్షపు నీటితో కారుతూ ఏకంగా వెంకటనర్సు,చాగంటి భిక్షం, యాదగిరికి చెందిన సుమారు 10 ఎకరాల్లో పండించిన ధాన్యం కొంత తడిసిపోగా మరికొంత ధాన్యం పూర్తిగా రుద్రమ చెరువులో కలిసిపోయింది.మరొక పక్క మామిడి,నిమ్మతోటల్లో సైతం చెట్లు ఈదురుగాళ్ళతో ఊడిపడ్డాయి.దీంతో రైతులకు అపారనష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వెంటనే కలెక్టర్ కొనుగోలుకేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసే విధంగా, పంట పొలాల్లో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని, జిల్లా వ్యవసాయ ఉన్నతాధికారులు వెంటనే యుద్ధప్రతిపాదికన పరిశీలించి రైతులకు పరిహారం అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

మనువాదాన్ని వ్యతిరేకిద్దాం, భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



నవతెలంగాణ-మునుగోడు

భారత దేశంలో కుల వ్యవస్థను కూకటివేళ్లతో పీకి వేయాలని, కుల వ్యవస్థకు మూలమైన మనుధర్మ శాస్త్రాన్ని వ్యతిరేకించి భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందామని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, ఐఏఎస్ రిటైర్డ్ చొల్లేటి ప్రభాకర్ తెలిపారు. ఆదివారం మునుగోడు మండలం కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ్ దగ్గర పూలె, అంబేద్కర్ జనజాతర కరపత్రాలు సామాజిక ప్రజా కుల సంఘాలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండలో ఈనెల 28వ తేదీన జరిగే పూలే అంబేద్కర్ జాతరకు మునుగోడు నుండి వేలాదిమంది తరలివస్తున్నట్టు తెలిపారు. సబ్బండ కులాలలో ఉన్న సాంస్కృతిక దళాలను ఒకే వేదిక మీదికి తీసుకొచ్చి ప్రదర్శింపజేయడం రాష్ట్రస్థాయి నాయకులు కవులు కళాకారులు మేధావులు ప్రసంగాలు ఆట ఆట మాట ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయనున్నట్లు చెప్పారు. ఈనెల 28న ఉదయం 10:00 నుండి సాయంత్రం వరకు నల్లగొండలోని ఎస్‌బీఆర్ ఫంక్షన్ హాల్‌లో జాతర నిర్వహించబడుతుందన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ఉన్న సాంస్కృతిక బృందాలను తరలించనున్నట్లు పేర్కొన్నారు. ఈ జాతరకు ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసిం, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి తప్పేట్లు స్కైలాబ్ బాబు, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, సుంకిరెడ్డి నారాయణరెడ్డి, పగడాల నాగేందర్, అంబటి నాగయ్య, స్కైబాబా, అనిత కుమారి, చక్రారి రామరాజు, మందడి సైదిరెడ్డి, బుర్ర సుధాకర్ పాల్గొననునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, మునుగోడు సర్పంచి మిర్యాల వెంకన్న, పూలే అంబేద్కర్ నియోజకవర్గం చైర్మెన్ మలిగే యాదయ్య, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్, పూలే అంబేద్కర్ ఉత్సవాల నియోజకవర్గం అధ్యక్షుడు నారపాక ఆంజనేయులు, బహుజన ఉద్యమకారుడు పందుల సురేష్, సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, బోడిసే సత్తయ్య, ఒంటెపాక అయోధ్య, మిర్యాల భరత్, వేముల లింగస్వామి, బొందు నరసింహ, ఏట యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



ప్రమాద స్థలాలను పరిశీలించిన ఎస్పీ

నవతెలంగాణ-మునగాల

మండల పరిధిలోని ఆకుపాముల సమీపంలో 65వ నెంబర్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను ఆదివారం జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలను నివారించే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రమాదాల బారినపడి ప్రజలు ప్రాణాలు పొగొట్టుకోవద్దన్నారు. ప్రజల ప్రాణాల రక్షణ కోసం రోడ్డు భద్రత చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదాలకు గల కారణాలను గుర్తించి అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. ఎన్‌హెచ్ఏఐ జీఎంఆర్ శాఖలు సమన్వయంగా పని చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా ఏ సమయంలో జరుగుతున్నాయి అనేది గుర్తించి జాతీయ రహదారుల వెంబడి గల గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. ఎస్పీ వెంట కోదాడ డిఎస్పి వెంకటేశ్వరరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, మునగాల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వీర రాఘవులు, మునగాల నడిగూడెం ఎస్ఐలు లోకేష్, ఏడుకొండలు సిబ్బంది ఉన్నారు.

గుడిసెలు లేని తెలంగాణ కావాలి

• ఎంపీ వెంకట్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరురూరల్



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 ఏండ్లు కావొస్తున్నా పేదోడికి ఉండే గుడిసెలు ఉన్నాయని, గుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం చూడాలని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని పటేల్‌గూడెం గ్రామంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణకు వారు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడారు.పటేల్‌గూడెం నుండి శ్రీనివాసపురం బీటీ రోడ్డు వేయించిన ఘనత తనకే దక్కిందన్నారు.అదేవిధంగా ఆలేరు నుండి మోత్కూర్ వెళ్లే అండర్ పాసు నిర్మాణానికి 60 కోట్ల రూపాయలతో నిర్మాణం పూర్తి చేశామన్నారు. మీ ఆలేరు ప్రాంతాన్ని పట్టుదలతో పని చేస్తున్నానని పేర్కొన్నారు.తొందరలోనే వంగపల్లి అండర్‌పాస్ బిడ్జి కూడా రూ.35 కోట్లతో నిర్మాణం చేపడుతున్నామని,తొందరలోనే పనులు చేస్తామన్నారు.గ్రామానికి ఎస్సీ కమ్యూనిటీ హాల్ మినరల్ పండు ద్వారా నిధులు సేకరించి మంజూరు చేపడతామన్నారు. 120 అడుగుల అంబేద్కర్ విగ్రహం పెట్టడం సంతోషకరమన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 గడుస్తున్నా ఏ ఒక్కరికి ఇండ్లు ఇచ్చిన దాఖలాల్లేవన్నారు. గ్రామంలో ఎంత మందికి భూమి ఉంటే వారికి రూ.3లక్షలు మంజూరు చేయాలని సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు.అనంతరం బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పని చేసిన బడుగు బలహీన మైనార్టీ వర్గాలు కండతడి పెడుతున్నారన్నారు.మహారాష్ట్రలో పుట్టిన డాక్టర్ బీఆర్.అంబేద్కర్ పటేల్‌గూడెంలో వారిని గుర్తు చేసుకోవడం ఎంతో గర్వకారణమన్నారు.అనంతరం అంబేద్కర్ యువజన కమిటీ ఆధ్వర్యంలో వారిని శాలువాతో ఘనంగా సన్మానించార్చు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య,కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు, కేవీపీఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శి అన్నపట్ల కృష్ణ,ఎంపీపీ గంధమల్ల అశోక్, సర్పంచ్ పులగం పద్మయాదరెడ్డి, ఎంపీటీసీ ఆరె ప్రశాంత్,మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు ,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈటల రాజేందర్ క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డిపై నిరాధారమైన అనుచిత వ్యాఖ్యలు చేసిన ఈటెల రాజేందర్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి క్షమాపణ చెప్పాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్ డిమాండ్‌చేశారు.ఆదివారం చౌటుప్పల్ పట్టణంలోని రాజీవ్ స్మారక భవనంలో ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్‌ను బలహీనపర్చడానికి బీజేపీ, బీఆర్‌ఎస్‌పార్టీలు ఆడుతున్న నాటకంలో భాగంగా ఈటల రాజేందర్ మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారన్నారు.ఉపఎన్నికల్లో బీఆర్‌ఎస్ దగ్గర రూ.25 కోట్లు తీసుకున్నట్టు ఆధారాలు ఉంటే బయట పెట్టాలని డిమాండ్‌చేశారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం



ఖాయమన్నారు.ఈ సమావేశంలో ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, ఎమ్ఎ.ఖయ్యుమ్, నల్ల నర్సింమ,ఊదరి నర్సింహ, దొనకొండ కృష్ణ, మారగోని శేఖర్‌గౌడ్, ఎర్రగోని లింగస్వామి, శ్రీశైలం, మహేశ్, గోపాల్ పాల్గొన్నారు.



అందె కోటయ్య మృతి

• నివాళులర్పించిన ఎమ్మెల్యే, పలువురు ప్రముఖులు

నవతెలంగాణ-గరిడేపల్లి

బీజేపీ మండల అధ్యక్షుడు, పోనుగోడు మాజీ సర్పంచ్ అందే కోటయ్య అనారోగ్యంతో ఆదివారం మరణించారు. ఆయన మృతదేహానికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ గట్టు శ్రీకాంత్‌రెడ్డి, నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్లు, సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మెన్ జుట్టుకొండ సత్యనారాయణలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నివాళులు అర్పించిన వారిలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కొణతం లచ్చిరెడ్డి, హుజూర్‌నగర్ అసెంబ్లీ కన్వీనర్ వేముల శేఖర్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు దేనుమకొండ రామరాజు, హుజూర్ నగర్ టౌన్ అధ్యక్షులు ముసుకుల చంద్రారెడ్డి, చిత్తలూరి సోమయ్య, రామినేని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతిగింజనూ కొనుగోలు చేస్తాం



ఆలేరురూరల్: రైతులు పండించిన ప్రతిగింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందం రెడ్డి అన్నారు. ఆదివారం పటేల్‌గూడెంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆలేరు వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం రైతు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందొద్దన్నారు. అదేవిధంగా దళారులకు అమ్మి రైతులు మోసపోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు పీఏసీఎస్ చైర్మెన్ మొగలగాని మల్లేశంగౌడ్, సర్పంచ్ పద్మయాదిరెడ్డి,ఎంపీటీసీ ఆరెప్రశాంత గౌడ్,మార్కెట్ వైస్ చైర్మెన్ గాదెపాక నాగరాజు, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ చింతకింది చంద్రకళ, మురళి,డైరెక్టర్లు బీస కృష్ణంరాజుగౌడ్, కేతావత్ సుందర్‌నాయక్,మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్, సంతోష్, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-సూర్యాపేట

లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట నూతన కమిటీని ఆదివారం స్థానిక లయన్స్ సర్వీస్ సెంటర్లో ఎన్నికల ద్వారా ఎన్నుకున్నారు.2023-24 సంవత్సరానికి గాను జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా దేవిరెడ్డి రవీందర్‌రెడ్డి,ఉపాధ్యక్షులుగా బోనగిరి విజయకుమార్, పెద్దిరెడ్డి కళ్యాణ్, ప్రధాన కార్యదర్శిగా రంగు దిలీప్‌కుమార్, కోశాధికారిగా బేజగం ఫణికుమార్, సహాయ కార్యదర్శిగా మీలా వంశీ, ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా పాశం అనంతరాములు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ చైర్మెన్‌గా వాంకుడోత్ వెంకన్ననాయక్‌లను ఎన్నుకున్నారు.ఎన్నికల అధికారులుగా పెండెం చంద్రశేఖర్, చిలుముల శ్రీనివాస్‌రెడ్డి, యామారమేష్ వ్యవహరించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా సమిష్టి కృషితో లయన్స్ క్లబ్ ద్వారా సేవలందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్, నూకల వెంకట్‌రెడ్డి, డాక్టర్.రమేష్‌చంద్ర, బావ్‌సింగ్, వెంపటి శబరినాథ్, బజ్జూరి శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్,డోగుపర్తి ప్రవీణ్,రాచకొండ శ్రీనివాసు,ముద్ద భిక్షపతి,బొమ్మగాని సైదులు,పుట్టా వెంకన్న,మంచాల శ్రీనివాసు,గజ్జి నాగేందర్, మద్ది సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాలి వానకు కూలిన భారీ వృక్షం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ప్రధాన రహదారిలో ప్రభుత్వ బాలుర హైస్కూల్ ముందు ఆదివారం సాయంత్రం అకస్మాత్తుగా వచ్చిన గాలివాన బీభత్సానికి భారీ వృక్షం కూలి విద్యుత్ వైర్లపై పడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. పోలీస్ ,విద్యుత్ అధికారులు వృక్షం కూలిన ప్రదేశంలో ఉండి ట్రాఫిక్ అంతరాయం జరగకుండా చూస్తున్నారు. విద్యుత్ పునరుద్ధరణ కోసం చర్యలు తీసుకుంటున్నారు.

25న బీఆర్ఎస్ నియోజకవర్గ నియోజకవర్గ స్థాయి ప్రతినిధుల ప్లీనరీ సమావేశం

యాదగిరిగుట్ట: ఈనెల 25న బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ ప్లీనరీ సమావేశం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామం లో శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్నట్టు ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి కోరారు.ఆదివారం ఆమె మాట్లాడారు.బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.అనంతరం స్థలాన్ని పరిశీలించారు.

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

సోమవారం 24 ఏప్రిల్ 2023



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన కలకోటి పెంటారెడ్డి దశదిన కర్మకు అంతటి పారిజాత నరసింహ హాజరై రూ.5 వేలు మృతుని కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి దేవస్థానం మాజీ చైర్మెన్ గోలి, గణేష్,వార్డు సభ్యులు పద్మారెడ్డి, అంతటి రాజు, సింగిల్ విండో డైరెక్టర్ ఏనుగు రఘుమరెడ్డి, ఏనుగు సుధాకర్‌రెడ్డి, అంశల సత్యనారాయణ, కర్ధురి మల్లారెడ్డి, గోలి మహేష్, చెరుకు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు వినతి

నవతెలంగాణ-మర్రిగూడ

బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు శనివారం హైదరాబాదులో జరిగిన బహుజన ఉద్యమ శంఖారావంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఆరోగ్య మిత్ర సమస్యల పరిష్కారానికి మార్గం చూపాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్టు ఆదివారం ఆరోగ్య మిత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 16 సంవత్సరాలుగా ఆరోగ్య మిత్రులు ఎదుర్కొంటున్న సమస్యలైనా, ఆరోగ్య మిత్రులను పర్మినెంట్ ఉద్యోగుల గుర్తింపు,28 వేల కనీస జీతంతో పాటు టీఏ డీఏ సౌకర్యం, అర్హత కలిగిన వారిని స్కిల్డ్ ఎంప్లాయిస్ గా గుర్తించి, డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ కేటాయింపు తదితర అంశాలను వినతిపత్రంలో పొందుపరిచినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి మహేందర్, నల్లగొండ జిల్లా అధ్యక్షులు గోలి నాగరాజు, ఆరోగ్య మిత్రాలు పాల్గొన్నట్టు పేర్కొన్నారు.

పరిహారానికి ని'బంధనాలు'

● 371 ఎకరాలలో పంట నష్టం ● నివేదిక ఇచ్చిన వ్యవసాయశాఖ ● క్షేత్రస్థాయిలో సర్వే లేకుండా నిర్ధారణ ● అంతా బోగస్ అంటున్న రైతు సంఘాల నేతలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లాలో గత నెలలో ఈదురు గాలులు, వడగళ్ల వర్షంతో చేతికొచ్చిన పంటలకు తీవ్ర నష్టం జరిగింది. ప్రధానంగా వరి, పత్తితో పాటు ఇతర కూరగాయలు, చిరుధాన్యాల పంటలు బాగా దెబ్బతిన్నాయి. నిబంధనల మేరకు 33 శాతం నష్టం జరిగితేనే పరిగణలోకి తీసుకోవాలని ఉత్తర్వులు జారీ కావడంతో అధికారులు సర్వే చేసినట్లు చూపిస్తూ చేతులు దులుపుకున్నారు. చాలాచోట్ల కోత దశలో ఉన్న పంటలను జాబితా నుండి తొలగించారు. నష్టాన్ని లెక్కల్లోకి తీసుకోవాలని రైతులు విన్నవించిన పట్టించుకో లేదు.



క్షేత్రస్థాయిలో సర్వే లేకుండా నిర్ధారణ...

గత నెలలో 17 నుండి 21వ తేదీ వరకు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అనేక మండలాల్లో వడగండ్ల వాన కురిసింది. అత్యధికంగా కనగల్, గుర్రంపోడు మండలాల్లో 59.5 మిల్లీమీటర్ల వర్షపాతం, మర్రిగూడ మండలంలో 42.7, అడవిదేవుల పల్లి లో 34.8, తిరుమలగిరిలో 33.3, దామరచర్లలో 30.7, మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. ఆ సమయంలో ప్రాథమికంగా 1673 ఎకరాలలో సుమారు కోటిన్నరకు పైగా నష్టం జరిగినట్టు అధికారులు అంచనా వేశారు. ప్రభుత్వానికి నివేదికను పంపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్ జిల్లా పర్యటించిన సమయంలో అకాల వర్షాలతో నష్టపోయిన పంటలకు ఎకరానికి 10 వేలు పరిహార అందిస్తామని చెప్పడంతో రైతులు ఆనందించారు. ఆ తర్వాత నిబంధనల పేరుతో వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలో కేవలం 371.24 ఎకరాలలో 324 మంది రైతులకు సంబంధించి 37.16 లక్షల రూపాయల పంట నష్టం మాత్రమే జరిగినట్లు తేల్చింది. రైతులకు సంబంధించిన బ్యాంకు ఖాతా వివరాలను జిల్లా ట్రెజరీ కార్యాలయానికి కూడా పంపించారు. దీంతో వాస్తవంగా నష్టపోయిన తమ పరిస్థితి ఏంటని పంటను నష్టపోయిన రైతులు తీవ్రంగా ఆవేదన చెందుతున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటన చేపట్టకుండా నివేదికలు సమర్పించారని రైతు సంఘాల నేతలు మండిపడుతున్నారు. వ్యవసాయశాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు కలిసి గ్రామాల వారిగా క్షేత్రస్థాయికి వెళ్లి సర్వే చేయాల్సి ఉన్న ఎక్కడ క్షేత్రస్థాయికి వెళ్లి పంటలను పరిశీలించిన దాఖలాలు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పెద్దగా లేవు. కొన్ని ప్రాంతాలకు మాత్రమే చుట్టపు చుపుగా వెళ్లిన వ్యవసాయశాఖ అధికారులు ఒకే ప్రాంతంలోని పంటలను పరిశీలించి అనంతరం వెనుతిరిగారని రైతులు ఆరోపిస్తున్నారు. అధికార పార్టీ నేతలు సూచించిన రైతుల పేర్లను మాత్రమే వ్యవసాయ శాఖ అధికారులు పరిగణలోకి తీసుకున్నారని రైతులు మండిపడుతున్నారు. సర్వే అంతా బోగస్ అని వారికి కావలసిన పేర్లను మాత్రమే పెట్టి వాస్తవంగా నష్టపోయిన రైతులకు జిల్లా అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు అన్యాయం చేస్తున్నారని ఆవేదన చెందుతున్నారు.

ప్రామాణికత ఏది...

నష్టం అంచనాకు అధికారులు ఏ ప్రామాణికతను తీసుకుంటున్నారో కానీ వారి చర్యలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గత నెలలో కురిసిన అకాల వర్షాలకు జిల్లా వ్యాప్తంగా 1673 ఎకరాలలో వరి పంటతో పాటు వివిధ కూరగాయలు, పండ్ల తోటలు దెబ్బతిన్నాయి. అధికారులు మాత్రం కేవలం 371 ఎకరాలలో మాత్రమే నష్టం వాటిల్లినట్టు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ నష్టం కూడా 33 శాతానికి లోబడే ఉన్నట్టు తేల్చారు. సాగు చేపట్టిన వరికి తీవ్రంగా నష్టం వాటిలిందని రైతులు వాపోతున్నారు. వడగళ్లతో గింజలు రాలిపోయి దిగుబడిలో సగానికి పడిపోయాయని కన్నీటి పర్యం అవుతున్నారు. అధికారులు మాత్రం 371 ఎకరాలలోనే అధీ 33 శాతానికి లోబడి వరకి నష్టం వాటిలినట్టు నివేదించారు. ఇప్పటికైనా తిరిగి జిల్లావ్యాప్తంగా రీసర్వే చేయించి వాస్తవంగా పంటలను నష్టపోయిన రైతులకు పరిహార అందించి న్యాయం చేయాలని నష్టపోయిన రైతులు, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

ఇలా వచ్చి.. అలా వెళ్లారు

నెలికంటి నరసింహ (రైతు వెలిమినేడు)

అధికారులు ఇలా వచ్చి అలా వెళ్లారు. అన్ని పొలాలకు తిరగలేదు. మిగతావి చూసినట్టు రాసుకొని పోయారు. నేను ఐదు ఎకరాలలో వేసిన వరి ఎక్కడికక్కడ విరిగిపోయి నేలకు ఒరిగింది. విషయాన్ని కలెక్టర్‌కు, వ్యవసాయశాఖ జేడీకి తెలియజేశాం. ఏం స్పందన రాలేదు. మండల స్థాయి అధికారులు మాత్రం పేర్లు వచ్చేటట్టు చూస్తామన్నారు. ఇప్పటివరకు ఎలాంటి సమాచారం అందలేదు.



నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

ఏర్పుల యాదయ్య (సీపీఐ(ఎం) మర్రిగూడ మండల కార్యదర్శి)



అధికారులు సర్వే ఏమి చేయలేదు. ఎక్కడా తిరుగిరాలేదు. ఎవరైనా పోయి చెబితే చూసిందే తప్ప సర్వే చేయలేదు. ఇప్పటికైనా వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేసి నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలి.

మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి

● సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-మునుగోడు



ప్రపంచ కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని మే 1వ తేదీ నుండి7 వరకు మే డే వారోత్సవాలను వాడ వాడల ఘనంగా నిర్వహించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ తెలిపారు. మునుగోడులో మేడే సన్నాక సీఐటీయూ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జీడిమెట్ల సైదులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా కుల, మతాలకతీతంగా నిర్వహించుకునే ఏకైక పోరాట దినం మే డేను కార్మికులందరూ ఐక్యంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. గతం కంటే నేడు జరగబోయే మే డే ఉత్సవాలు ఒక ప్రాధాన్యతను సంతరించుకోబోతున్నాయని, మోడీ ప్రభుత్వం దేశంలో మేడే విశిష్టతను దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తుందని, విశ్వకర్మ జయంతిని కార్మిక దినోత్సవంగా జరుపుకోవాలని కుటిల ప్రయత్నం చేస్తుందని తెలిపారు. ఇటువంటి దుర్మార్గమైన చర్యలను కార్మిక వర్గం ముక్త కంఠంతో ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు మండల నాయకులు రెడ్డిమల్ల యాదగిరి, నీరుడి రాజ్యలక్ష్మి ఈశ్వరయ్య, అంజమ్మ,జి సుధాకర్, కిష్టయ్య, రాధిక, కవిత, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

● ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ




తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. నల్లగొండ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ ఇండోర్ స్టేడియం నందు గత 2 రోజుల నుండి నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఓపెన్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ క్రీడాకారులకు ఆదివారం బహుమతులు అందజేసి మాట్లాడారు. ఈ పోటీలలో వివిధ జిల్లాల తరపున సుమారు 100 క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగొని రమేష్ గౌడ్, టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ వైస్ చైర్మెన్ ఆనంద్ బాబా, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎప్పటికప్పుడు ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలి

● మిల్లులు, ఐకేపీలను పరిశీలించిన డీఎస్‌ఓ

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యాన్ని మిల్లర్లు ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకోవాలని డీఎస్ఓ వెంకటేశ్వర్లు ఆదేశించారు. ఆదివారం మండలంలోని తుంగపాడులో ఉన్న గౌరు నారాయణ, వంశీ సాయి రైస్ మిల్లులను, తుంగపాడు త్రిపురారం పెద్దదేవులపల్లిలో ఐకేపీ కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఏరోజుకారోజు ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా దిగుమతి చేసుకోవాలన్నారు. ధాన్యం దిగుమతి చేసుకోవడంలో మిల్లర్లు ఇబ్బందులు పెట్టొద్దని సూచించారు. మిల్లర్లు సకాలంలో ధాన్యం దిగుమతి చేసుకుంటున్నారని రైతులు అపోహలోకు గురి కాకుండా ప్రభుత్వ నిబంధనగానమునంగా నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే మిల్లర్లు తీసుకుంటున్నారని ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని కోరారు. ధాన్యం ఎగుమతి కోసం లారీ డ్రైవర్లు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఐకేపీ కేంద్రాల నిర్వాహకులు ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని చెప్పారు. ఐకేపీ కేంద్రాల వద్ద టర్పెన్లు అందుబాటులో ఉంచుకోవాలని, అకాల వర్షాలకు దాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డటీ రామకృష్టారెడ్డి, ఆర్ఐలు సురేందర్ సింగ్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్ కుట్రలో భాగమే 'డార్విన్' తొలగింపు

● డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్య అంశాల్లో ఉంచాలి

● సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఆర్ఎస్ఎస్ కుట్రలో భాగంగా డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యాంశాల నుంచి తొలగిస్తున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్ అభిప్రాయపడ్డారు. ఆదివారం పలు వసతి గృహాల్లో విద్యార్థులకు దారుణం సిద్ధాంతం తొలగింపుపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ కనుసనల్లో బీజేపీ ప్రభుత్వం శాస్త్రీయ విద్యాపై దాడి చేస్తుందని, దేశ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. జాతీయ ఉద్యమంలో హిందూ ముస్లిం ఐక్యతను, గాంధీ హత్య సంబంధించిన పాటలను తొలగించి, దేశంలో విద్యను మూఢత్వాలకు నెట్టి విద్యా కాసాయికరణ చేసే ప్రయత్నంలో భాగంగానే చరిత్రను వక్రీకరించి, రద్దు చేస్తుందని తెలిపారు. డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యాంశాలు ఉంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ మతోన్మాద తిరోగమన సిద్ధాంతాలను భావజాలాన్ని వ్యాప్తికి మేధావులు, ప్రజాస్వామ్యక వాదులు, శాస్త్రజ్ఞులు, వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు. దేశభక్తితో భారతీయులందరూ శాస్త్ర సాంకేతిక రంగాలను కాపాడుకోవాలని శాస్త్ర విద్యా కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

నవతెలంగాణ-చండూర్



తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఐకేపీ, వీఓఏలను సెర్పు ఉద్యోగులుగా గుర్తించాలని, వారికి 26 వేల కనీస వేతనం వెంటనే అమలు చేయాలని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐకేపీ వీఓఎల రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె ఆదివారం ఏడవ రోజుకు చేరుకుంది. చండూరు మండల కేంద్రంలో జరుగుతున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ లో సుమారు 18 వేల మంది వివోఏలు గ్రామ సంఘాలకు సహాయకులుగా 19 సంవత్సరాల నుండి అనేక కష్టనష్టాలకోర్చిపని చేస్తున్నారని అన్నారు. గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని వేతనాలు నేరుగా వివోఏ లో ఎకౌంట్లో వేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే సమ్మ ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మోగదాల వెంకటేశం, పూలే అంబేద్కర్ జయంతి నియోజకవర్గ చైర్మన్ మలిగే యాదయ్య, అధ్యక్షుడు నారపాక ఆంజనేయులు, ఆసంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పి.యాదగిరి, మానుక ఆహల్యలి పెంద్యాల లలిత,మిట్టపల్లి అరుణ, లెంకల రాణి, బోయపల్లి అమృత, దొంతగాని శశికళ, జక్కలి యాదమ్మ, ఇడెం పుష్ప కుమారి, మాదగోని అరుణ, పాల్వాయి లక్ష్మి, సుగుణ, జెట్టి పద్మ, డోనాల కరుణ, నారపాక నిర్మల,ఎస్ లింగయ్య,, పులిజాల జ్యోతి, కవిత, నేర్లకంటి మోక్షారాణి తదితరులు పాల్గొన్నారు.

మే 7న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దూర విద్యా కేంద్రం నల్లగొండలో దూర విద్యా కేంద్రం నాక్ కి వెళ్తున్న దృష్ట్యా ఆలమ్ని అసోసియేషన్ ఆధ్వర్యంలో మే 7న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నల్గొండ, ఖమ్మం జిల్లాల నాక్ ఇన్‌చార్జి, రాష్ట్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ బీ.ధర్మ నాయక్ తెలిపారు. ఆదివారం నల్లగొండ రీజనల్ సెంటర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రీజినల్ సెంటర్ ఏర్పాటు అయినప్పటి నుండి నేటి వరకు 10 అధ్యయన కేంద్రంలో విద్యను అభ్యసించి వివిధ రంగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొనాలని కోరారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్‌గా నియమితులైన డాక్టర్ బీ.ధర్మానాయకును నల్లగొండ రీజనల్ సెంటర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో కోఆర్డినేటర్ అంతటి శ్రీనివాసులు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు నరాందాస్ సైదుబాబు, జాక్టోలు నాగిరెడ్డి, శ్రీకాంత్, మహేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను విజ్ఞానం వైపు మళ్లించడానికే జనజాతర

● పూలే, అంబేద్కర్ జనజాతరను జయప్రదం చేయండి

● కరపత్రాల పంపిణీలో పలువురు వక్తలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



సమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్న అంతరాలు, దోపిడీదారుల కుట్రలకు సబ్బండ కులాలు బలవుతున్నాయని, మూఢనమ్మకాలు అజ్ఞానం వైపు ప్రజలను తీసుకెళ్తున్నారని, ప్రజలను విజ్ఞానం వైపు మళ్ళించడమే జన జాతర ఉద్దేశమని రిటైర్డ్ ఐఏఎస్ చోలేటి ప్రభాకర్, గురుకులాల ప్రిన్సిపల్ గాదె లింగస్వామి, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకులు, మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లెపాక వెంకన్న అన్నారు. ఆదివారం కేవీపీఎస్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉదయం 5 గంటల నుండి ఎన్జీ కాలేజీ వాకర్స్‌కి పూలే అంబేద్కర్, జనజాతర కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశం అభివృద్ధి జరగాలన్న సమ సమాజం నిర్మాణం జరగాలన్న చదువే ప్రాధాన్యమని, అందులోని శాస్త్ర సాంకేతిక విజ్ఞానమే ప్రధానం తప్ప మూఢనమ్మకాలు, జ్యోతిష్యాలు కావని అన్నారు. చరిత్రని తుడిపి వేయాలని చూస్తున్న మనువాదులు చరిత్రలో కనుమరుగవడం ఖాయమని పేర్కొన్నారు. ఏప్రిల్ 28న నల్లగొండ ఎస్బిఆర్ ఫంక్షన్ హాల్లో పూలే అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓయూ ప్రొఫెసర్ కాసిం, తప్పెట్ల స్కైలాబ్ బాబు, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆర్. శ్రీరామ్‌నాయక్, గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ చోలేటి ప్రభాకర్, సుంకిరెడ్డి నారాయణరెడ్డి, పగడాల నాగేందర్, గాదే లింగస్వామి, అనిత కుమారి, బాబా చక్రహరి రామారావు, సుధాకర్, పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ బకరం శ్రీనివాస్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగాని జనార్ధన్‌గౌడ్, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు మానుపాటి భిక్షమయ్య, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. నరసింహ, గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్లీనరీని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నకిరేకల్



ఈ నెల 25 న నకిరేకల్ పట్టణంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ నియోజకవర్గ ప్లీనరీని విజయవంతం చేయాలనీ నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 25 న నియోజకవర్గ వ్యాప్తంగా గులాబీ జెండా పండుగను ఘనంగా నిర్వహించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్లీనరీ సమావేశానికి ప్రతి గ్రామం నుంచి 30 నుంచి 50 మంది హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చింతల సోమన్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ చల్లా కృష్ణారెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలపై భారం లేని అభివృద్ధి చేయండి

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీలో ప్రధాన రహదారి విస్తరణ పనులు అప్పుతో చేయడం వల్ల మున్సిపాలిటీ ప్రజలను ప్రమాదంలో పడవేసినట్లేనని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ నుండి రూ. 26 కోట్లు అప్పు తీసుకుని రోడ్లు విస్తరణ చేయడంలో గల ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ అప్పు వడ్డీతో సహా మున్సిపాలిటీ ప్రజలపై పడుతుందన్నారు. అభివృద్ధి, ప్రజా అవసరాల నిమిత్తం పట్టణంలోని వ్యాపారస్తులు, ప్రజలు స్వచ్ఛందంగా 50 ఫీట్ల వెడల్పు కోసం తమ భవనాలను కటింగ్ చేస్తున్న తరుణంలో భవనాల పోర్టుకోలతో డ్రైనేజీకి ఎలాంటి ఇబ్బంది లేకున్నా అభివృద్ధి పేరుతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదన్నారు. ఈ సమావేశంలో మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దూలం సోమయ్య, రంగు వీరయ్య, చెనగోని రాజశేఖర్‌గౌడ్, ప్రభు కుమార్, చెరుపల్లి సైదులు, పశుపతి, దైద సురేష్, నర్సింగ్ మహేష్‌గౌడ్, వంటెపాక సతీష్, వంటెపాక నక్షత్, నల్గొండ సాయి, మహేష్ , పందిరి సతీష్ పాల్గొన్నారు.

మహాత్మా బసవేశ్వర జయంతి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకను ఆదివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ సంక్షేమ భవన్ బీసీ సంక్షేమశాఖ అధికారి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారిణి పుష్పలత మహాత్మా బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మహనీయులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో ముందుకు సాగేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం మహనీయుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్, బలిజసంగం నల్లగొండ జిల్లా అధ్యక్షులు పొగాకు నాగరాజు, సంఘ సభ్యులు ఇమ్మడి పరమేష్, శేఖర్, ఈశ్వరయ్య, కర్ణ వరప్రసాద్, ఆనంద్, వినయ్, కొండూరు సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మారయ్యకు మంత్రి జగదీశ్‌రెడ్డి సంతాపం

నవతెలంగాణ-చండూర్

మహబూబ్ నగర్ ఎస్పీ కొత్తపల్లి నర్సింహ తండ్రి మారయ్య స్వగ్రామం మండలంలోని కొండాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల, ప్రభాకర్‌రెడ్డి, నల్గొండ, తుంగతుర్తి ఎమ్మెల్యేలు, నల్గొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కొత్తపల్లి మారయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.



నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లపై చర్య తీసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా సీసీ రోడ్లు నిర్మిస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య అన్నారు. ఆదివారం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఆరో వార్డు వెంకటాపురంలో వేస్తున్న సిమెంటు రోడ్ల పనులను పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలు, నాణ్యత ప్రమాణాలను పాటించకుండా కాంట్రాక్టర్ తన ఇష్టానుసారంగా రోడ్లను వేస్తున్నారని తెలిపారు. పర్యవేక్షించాల్సిన అధికారులు అక్కడ ఎవరూ ఉండకపోవడం వలన సదర్ కాంట్రాక్టర్ తనకి ఇష్టం వచ్చిన విధంగా రోడ్లు వేస్తూ అడిగిన గ్రామ ప్రజలపై దురుసుగా ప్రవర్తిస్తున్నాడని, పైగా మేము అన్నిచోట్ల కంకర పొడి తోటే వేస్తున్నము ఇక్కడ కూడా ఇలాగే వేస్తాం అని గ్రామస్తులను బెదిరిస్తున్నాడని ఆరోపించారు. సంబంధిత కాంట్రాక్టు లైసెన్స్‌ను రద్దు చేసి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం గ్రామస్తులు చిరబోయిన నరసింహ, చి రబోయిన గట్టయ్య, మాదరబోయిన వెంకన్న, కొమిడాల రాంరెడ్డి ,మణమ్మ ,కట్ట యాదయ్య , అవిశెట్టి కిరణ్, మెండే ఇస్తారమ్మ తదితరులు పాల్గొన్నారు.



మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ తెలిపారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని 11వ వార్డులో రూ.50 లక్షలతో మహబూబ్‌నగర్ రోడ్డు నుంచి మిషన్ కాంపౌండ్ వరకు చేపట్టిన సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. పట్టణాల రూపురేఖలను మార్చి ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులను తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అల్లంపల్లి నర్సింహ, వైస్ చైర్మన్ రహత్ అలీ,స్థానిక కౌన్సిలర్ తస్కిన్ సుల్తానా, వేముల రాజు, పొన్నబోయిన సైదులు, తౌఫిక్ ఖాద్రీ, చిత్రం ప్రదీప్, బొడ్డుపల్లి కృష్ణ, ఇలియస్, ఏఈలు రాజు, శంకర్, ఐడీ ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట

సోమవారం 24 ఏప్రిల్ 2023



మల్టిపుల్ కౌన్సిల్ మైల్‌స్టోన్ అవార్డు అందుకున్న తిరుమలగిరి లయన్స్ క్లబ్

నవతెలంగాణ-తిరుమలగిరి

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం శంషాబాద్ హోటల్ సీట డిల్‌లో ఏర్పాటుచేసిన ఇంటర్నేషనల్ మల్టీపుల్ కన్వెన్షన్ ఎండి 320 సమావేశం నిర్వహించారు.సమావేశంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుమలగిరిని ఎంపిక చేసి మెంబర్‌షిప్ గ్రోథింగ్‌పై మల్టీపుల్ కౌన్సిల్ మైల్‌స్టోన్ అవార్డును లయన్ ఘట్టమనేని బాబురావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రయ్యగౌడ్, కార్యదర్శి ఐత శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్, మాజీ కార్యదర్శి కృష్ణమాచారి, క్లబ్ సభ్యులు గణేష్, టి.లక్ష్మణ్, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ ఎంపీటీసీ

నవతెలంగాణ-తిరుమలగిరి

హైదరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ నివాసంలో ఆదివారం తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామ ఎంపీటీసీ పొన్నం సుమత వెంకన్న ఆ పార్టీ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు.ఆమెకు ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్నేహలత,దూపటి రవీందర్, సర్పంచ్ ఆకుల వీరయ్య, మండల్ రెడ్డి వేణు గోపాల్‌రెడ్డి, చిన్నుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.





జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు, 'డబుల్'ఇండ్లు ఇప్పించేందుకు కృషి

- ఐజేయూ జాతీయ ఉపాధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్

నవతెలంగాణ-తుంగతుర్తి

సీఎం కేసీఆర్ సహకారంతో మీడియా అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ కృషితో రామన్న రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటిస్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చే విధంగా కృషి చేస్తానని ఐజేయూ జాతీయ ఉపాధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు.ఆదివారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో నిరంతరం కృషిచేసిన జర్నలిస్టు సోదరులందరికీ రానున్న రోజులో ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా రంగాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు అవకాశమున్నచోట డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరయ్యే విధంగా కృషి చేస్తానన్నారు.జర్నలిస్టు సోదరులు అధైర్య పడవద్దన్నారు.మున్ముందు రాష్ట్రంలో జర్నలిస్టులందరికీ మంచిరోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.తుంగతుర్తి నియోజకవర్గంలోని జర్నలిస్టులకు స్థానిక ఎమ్మెల్యే ,స్నేహశీలి డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్‌తో మాట్లాడి ఇండ్ల స్థలాల మంజూరయ్యే విధంగా, తాను సర్వశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన్ను టీయూజేహెచ్ 143 మండల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోపగాని లింగమూర్తి, టీయూడబ్ల్యూజేహెచ్ 143 జిల్లా నాయకులు ఎండి బాబా షెరుద్దీన్,ఓరుగంటి శ్రీనివాస్,ఓరుగంటి సుభాష్, ఎండి మజీద్, పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలని ధర్నా

నవతెలంగాణ-అర్వపల్లి

అకాలవర్షాలకు పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఎకరానికి రూ.50 వేల నష్టపరిహారం ఇవ్వాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం అఖిలపక్షంలో ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ధర్నాకు పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ మద్దతు తెలిపి మాట్లాడారు.రైతులు ఆరుగాలం కష్టపడి, అప్పులు పాలు చేసి పెట్టుబడులు పెట్టారన్నారు.కానీ అకాలవర్షానికి వందల ఎకరాల్లో వరి పంట నేలమట్టమైందన్నారు.రైతులు ఐకేపీ సెంటర్లలో పోసిన ధాన్యం తడిసిందన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన రైతుసంఘం నాయకులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం రైతు సంఘం నాయకులు పరిశీలించారు.రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొప్పోజు సూర్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి కంబాల శ్రీనివాస్ మాట్లాడారు.ధాన్యం వరి చేను నుండి కొనుగోలు సెంటర్‌కు తీసుకురావడానికి అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించాలని కోరారు. మిల్లర్లు కొనుగోలు చేసే సమయంలో ధాన్యంలో తరుగు తీస్తున్నారని, ఇది సరికాదన్నారు.ధాన్యం బోరాలతో రైతులు పంట చేల నుండి మిల్లులకు చేరవేస్తున్నప్పటికీ 60 కేజీల నుండి 100 కేజీల ధాన్యాన్ని తరగుగా తీస్తున్నారన్నారు.హమాలీ ఖర్చులు కూడా తీసుకుంటున్నారన్నారు.ధాన్యాన్ని క్వింటాల్‌గా కాకుండా బస్తాలుగా లెక్కించి మరోసారి రైతుల వద్ద నుండి తరుగు తీసుకుంటున్నారన్నారు. ఈ విధంగా రైతులను కొంతమంది రైస్ మిల్లర్లు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఈ విధానంతో రైతులు నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సావిత్రి,అశోక్, రాంబాబు, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుతో మహిళ మృతి

నవతెలంగాణ-అర్వపల్లి

పిడుగుపాటుతో మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నాణ్య తండా ఆవాస గ్రామం పూర్యతండాలో ఆదివారం చోటుచేసుకుంది. కుటుంబసభ్యులు తెలిపిన విరాల ప్రకారం... పూర్యానాయక్‌తండాకు చెందిన కేలోతు రంగమ్మ(45)వ్యవసాయ పనుల కోసం పొలం వద్దకు వెళ్ళగా పిడుగుపాటు సంభవించడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు.



తడిసిన ధాన్యం

నవతెలంగాణ-చివ్వెంల

అకాల వర్షానికి ఆరుగాలం పండించిన పంట అంతా నీటిపాలైంది. అకాల వర్షానికి రైతులు భారీగా నష్టపోయారు. చేతికి అందిన పంట కళ్ళముందే నీడ మును గుతూ ఉంటే కంటనీరు పెట్టుకోవడం తప్ప చేసేదేం లేక చూస్తుండి పోయారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీటి పాలు కావడం తో బాధిత రైతులు తల పట్టుకున్నారు.మండలంలో ఆదివారం భారీగా కురిసిన వర్షానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని ధాన్యం రాశులు తడిసి పోయాయి. కొనుగోలు కేంద్రాలలో దాన్యం కుప్పల చుట్టూ చేరిన వర్షపు నీటిని రైతులు తొలగిస్తున్నారు.కొనుగోలుకేంద్రాలలో ధాన్యం తీసుకువచ్చి రోజులు గడుస్తున్న కాటాలు పెట్టడం రైతులు వాపోతున్నారు.బండమీది చందుపట్లలో అరబోసిన ధాన్యం నీటిలో కొట్టుకు పోవడంతో తలలు పట్టుకున్నారు. కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



అకాలవర్షానికి పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి
- అఖిలపక్షాల ఆధ్వర్యంలో ధర్నా
- పంటలను పరిశీలించిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-అర్వపల్లి

వడగండ్ల వానను జిల్లా వ్యాప్తంగా వరిరైతులతో పాటు మామిడి, నిమ్మబత్తాయి తోటల రైతులు పూర్తిగా నష్టపోయారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండలం వేల్పుచర్ల గ్రామంలో జనగాం-సూర్యాపేట రోడ్డుపై రైతులు తమను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు.ధర్నాకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, కాంగ్రెస్ నాయకులు అన్నెపర్తిజ్ఞానసుందర్ మద్దతుతెలిపారు.ధర్నాతో ఐదు కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.ఈ సందర్భంగా మల్లు నాగార్జున్‌రెడ్డి మాట్లాడుతూ శనివారం రాత్రి కురిసిన వడగండ్ల వానకు జిల్లా వ్యాప్తంగా వేల ఎకరాల్లో వరి పంటనేలపాలైందన్నారు.నిమ్మ బత్తాయి, మామిడి తోటల రైతులకు తీవ్ర నష్టం





వాటిల్లిందన్నారు.అర్వపల్లి మండలవ్యాప్తంగా 10 వేల ఎకరాల్లో పంటనష్టం వాటిల్లిందన్నారు. వేల్పుచర్ల, అడివెంల గ్రామాల్లో 400 ఎకరాల్లో పంటనష్టం వాటిల్లిందన్నారు.పంటనష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేల పరిహారమిచ్చి ఆదుకోవాలని కోరారు.అనంతరం తహసీల్దార్ యాదగిరిరెడ్డి ధర్నాకు వద్దకు చేరుకుని రైతులు, నాయకులతో మాట్లాడారు.మండలంలో 10 వేల ఎకరాల్లో పంటనష్టం వాటిల్లిందని, నివేదికను జిల్లా అధికారులకు పంపిస్తామన్నారు.ఏఈవోలు శోభారాణి, సత్యం వ్యవసాయ పంట పొలాలను పరిశీలించారు.

పంటపొలాలను పరిశీలించిన మల్లు నాగార్జున్‌రెడ్డి

ధర్నా అనంతరం వేల్పుచర్ల గ్రామంలో వరి పంట పొలాలను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పరిశీలించారు.వ్యవసాయాధికారులు రైతుల పంటనష్టాన్ని అంచనా వేసి పరిహారం అందేలా చూడాలన్నారు. పంటనష్టపరిహారం అందించకుంటే మండలంలోని ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మండల అధ్యక్షులు వజ్ర శ్రీనివాస్, చెరుకు ఏకలక్ష్మీ, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, వేల్పుచర్ల గ్రామరైతులు పాల్గొన్నారు.

పదోన్నతులు,బదిలీలు చేపట్టాలి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లినర్సిరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వం చొరవ చూపి ఉపాధ్యాయుల పదోన్నతులు,బదిలీలు వేసవిలో నిర్వహించాలని నల్లగొండ,ఖమ్మం, వరంగల్ నియోజక వర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉపాధ్యాయులు, కాంట్రాక్టు అధ్యాపకులు, గురుకుల ఉపాధ్యాయులు,కస్తూర్బా పాఠశాలల ఉపాధ్యాయురాళ్లతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో ఆయన మాట్లాడారు.నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని,నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.కేజీబీవీ సీఆర్టీలకు కనీసవేతనం ఇవ్వాలని కోరారు.పాఠశాలల్లో సర్వీస్‌పర్సన్స్‌ను నియమించాలని కోరారు.ఉన్నత పాఠశాలల్లో నైట్ వాచ్‌మెన్ నియ మించాలన్నారు.ఈసందర్భంగా ఉపాధ్యాయులతో నిర్వహించిన ముఖాముఖిలో ఆయన సమాధానాలిచ్చారు.ఈ సమావేశంలో అధ్యక్షులు ఎస్.సోమయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్,ఉపాధ్యక్షులు పి.శ్రీనివాస్‌రెడ్డి,కోశాధికారి జి.వెంకటయ్య,రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు జె.యాకయ్య,జిల్లా కార్యదర్శులు ఎస్‌కె.సయ్యద్, సీహెచ్.వీరారెడ్డి, బి.పాపిరెడ్డి, వి.రమేష్,బి.ఆడమ్,ఎస్‌టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.క్రాంతికుమార్,కాంట్రాక్ట్



హుజూర్‌నగర్‌లో..

లెక్చరర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్,మహిళా కమిటీ కన్వీనర్ జె.క్రాంతిప్రభ,మినీ గురుకుల అసోసియేషన్ రాష్ట్ర నాయకులు లక్ష్మీ, మైనార్టీ



సూర్యాపేటలో...

గురుకుల నాయకులు శారద, సోషల్‌మీడియా కన్వీనర్ డి.శ్రీనివాసాచారి, అకాడమిక్ సెల్ కన్వీనర్ ఆర్.శ్రీను,సాంస్కృతిక కమిటీ కన్వీనర్ బి.ఆనంద్, యరగాని.లింగయ్య,బండ్ల.రమేష్ ఏలే.శీనయ్య,దామళ్ల. నరేందర్. డి.బాలాజీ,పి.కర్నాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులు బదిలీలు చేపట్టాలి

హుజూర్‌నగర్‌టౌన్ : ప్రభుత్వం చొరవ చూపి ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు వేసవిలో నిర్వహించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లినర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక హుజూర్‌నగర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్ అధ్యాపకులు, గురుకుల ఉపాధ్యాయులు, కస్తూర్బా పాఠశాలల ఉపాధ్యాయినీలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఆయన హాజరై మాట్లాడారు. నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ సీఆర్టీలకు కనీస వేతనం ఇవ్వాలని, పాఠశాలల్లో సర్వీస్ పర్సన్స్‌ని నియమించాలని, ఉన్నత పాఠశాలల్లో నైట్ వాచ్ మెన్ నియమించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ .అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు పీ.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు ఆర్.దామోదర్, నాగేశ్వర రావు, జెట్టి కమల , సీనియర్ నాయకులు చెన్నా సైదులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బీరెళ్ళి శ్రీనివాసరెడ్డి, నలబోలు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బసవేశ్వరుడి బోధనలు స్ఫూర్తిదాయకం

- మహాత్మా బసవేశ్వరుడి ఉపదేశాన్ని గుర్తించుకోవాలి
- బసవ భావన నిర్మాణానికి మంత్రి ఆదేశాలు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

800 కిందే సమాజంలో కుల, వర్ణ, లింగ బేధాలు లేవని అందరు సమానమేనని చాటి చెప్పిన ప్రముఖుడు బసవేశ్వరుడని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు.సమాజంలో కుల వ్యవస్థను వర్ణ భేదాలను, లింగ వివక్షను సమూలంగా వ్యతిరేఖించిన గొప్ప అభ్యుదయ వాధి బసవేశ్వర స్వామి అని కొనియాడారు.జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆదివారం జిల్లా వెనుకబడిన శాఖ ఆధ్వర్యంలో మహాత్మా బసవేశ్వర 890జయంతిని పురస్కరించుకుని బసవేశ్వర చిత్ర పటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభ్యుదయవాది, వీరశైవ మత స్థాపకుడు మహాత్మ బసవేశ్వరుని జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా అధికారికంగా నిర్వహిస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ సమసమాజ స్థాపనకు పాటు పడిన వారిని స్మరిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు.లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ వారి సభ్యులు కోరిన రుద్రభూమి, బసవ భవన నిర్మాణం అలాగే ఆ ప్రాంగణంలో బసవేశ్వర విగ్రహ ఏర్పాట్లు త్వరలోనే శంకుస్థాపన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకుందామని



మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.సమావేశం మందిరంలో ఉన్న సంఘ సభ్యులు అందరూ మంత్రిగారు ఇచ్చిన వాగ్దానానికి అందరూ నిలబడి కరాల ధ్వనులతో మంత్రికి తమ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్ మోహన్ రావు డిఆర్‌ఓ రాజేంద్ర కుమార్ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షులు ఎస్ చంద్రశేఖర్ గౌరవాధ్యక్షులు ఎస్ఎస్ సోమయ్య కార్యదర్శి పి శేఖర్ కోశాధికారి డి శ్రీనివాస్ గారి జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్లీనరీని విజయవంతం చేయండి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఈనెల 25న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న ప్లీనరీని విజయవంతం చేయాలని రాజ్యసభ సభ్యులు, జిల్లా అధ్యక్షులు బడుగు లింగయ్య యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే



క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలుత ఆయా గ్రామాలలో పార్టీ శ్రేణులు వార్డుల వారీగా గులాబీ జెండాను ఆవిష్కరించాలని సూచించారు. అనంతరం 11 గంటలకు భారీగా ప్లీనరీకి తరలిరావాలని కోరారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అందుకే దేశవ్యాప్తంగా రాష్ట్రాలలోని ప్రజలు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. నాయకులు అప్రమత్తతతో ఎవరికి వారు శ్రేణులను ప్లీనరీకి స్వచ్ఛందంగా తరలివచ్చే విధంగా బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సుంకర అజయ్ కుమార్, శీలం సైదులు, ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, సత్యబాబు, ఆంజనేయులు, వెంకటేశ్వరరావు, బట్టు శివాజీ, తుమ్మలపల్లి భాస్కర్, చందు నాగేశ్వరరావు, బెజవాడ శ్రవణ్,వేనేపల్లి వెంకటేశ్వరరావు, గింజుపల్లి రమేష్, సత్యవతి, ఎస్‌కే.రహీం, ముస్తఫా, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



ఉరుముల మెరుపులతో వర్షం

- రాలిన మామిడి, తడిచిన ధాన్యం
- గుడిబండ గ్రామంలో కూలిన విద్యుత్ స్తంభాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ పట్టణం, మండల పరిధిలోని గ్రామాలలో ఆదివారం ఉరుముల మెరుపులతో, గాలులతో వర్షం పడింది. మండల పరిధిలోని అన్ని కాపుగల్లు, మంగళ్ తండా, రెడ్లకుంట, నల్లబండగూడెం గ్రామాలలో వడగళ్ల వాన, మంచు రాళ్ల వర్షం పడింది. మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో విద్యుత్ స్తంభాలు పడి విద్యుత్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. విపరీతమైన గాలులకు మామిడిపంట నేలరాలింది. ముఖ్యంగా కాపుగల్లో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం పూర్తిగా తడవడంతో రైతులు పట్టాలు కప్పుకుంటూ నీటిని క్రిందకి వదులుతూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలని పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో ఐకేపీ కేంద్రంలో పోసిన ధాన్యం అకాల వర్షంతో తడిసిపోయిందని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య కోరారు.ఆదివారం గ్రామంలోని ఐకేపీ సెంటర్‌ను ఆయన పరిశీలించి మాట్లాడారు.రైతులు ఐకేపీ కేంద్రంలో ధాన్యం పోసి వారం రోజులైందని, అకాలవర్షంతో ధాన్యం తడిసిందన్నారు.ధాన్యం తడిసిన రైతుల బాధలు వర్ణణాతీతమన్నారు.వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండలనాయకులు కడారి లింగయ్య, రాములు, రైతులు పాల్గొన్నారు.



దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన దొంతిరెడ్డి కృష్ణారెడ్డి కుమారుడు దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి హైదరాబాదులోని మీర్‌పేట స్టాండింగ్ కమిటీ కౌన్సిల్‌గా ఎన్నికైనందుకు ఆదివారం ఆయన మిత్రబృందం ఘనంగా సన్మానించారు. శ్రీనివాసరెడ్డికి ఆ పదవి రావడం తమకు చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు వల్లపు దాసు కృష్ణ, ఎన్ఆర్ఐ పేటేటి బాల కిరణ్, డాక్టర్ నరేందర్, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య, సుందర్, శ్రీనివాసాచారి, గణేష్, కిషోర్, గౌతంరెడ్డి, నాగ సైదులు, అరుణ్, విజయ్ పాల్గొన్నారు.

కూలిన 200 ఏండ్ల నాటి వృక్షం

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలపరిధిలోని పరెడ్డిగూడెం గ్రామంలో వీచిన కొద్దిపాటి గాలులకు గ్రామంలోని బొడ్రాయి వద్ద గల 200 ఏళ్ల నాటి వేపచెట్టు ఆదివారం కూలింది. అయితే కొద్దిపాటి గాలులకే చెట్టు కూలడంతో పక్కనే ఉన్న వీరంరెడ్డి కోటమ్మ ఇంటిపై పడి ఇల్లు ధ్వంసం అయింది. సుమారు రెండు లక్షల ఆస్తి నష్టం జరిగిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





పద్మశాలి సంఘం నూతన కమిటీని ఎన్నిక

నవతెలంగాణ-గరిడేపల్లి

గరిడేపల్లి పట్టణ పద్మశాలి సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులుగా శ్రీరామ్ సీతారాములు, ప్రధాన కార్యదర్శిగా బొట్ల రాములు, ఉపాధ్యక్షులుగా మేక హనుమంతరావు, గౌరవాధ్యక్షులుగా గూడా అంజయ్య, చెన్నా పాపయ్య, కోశాధికారిగా సూరేపల్లి ఏడుకొండలును, సభ్యులుగా గుడా శ్రీనివాస్, నక్క భద్రగిరిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ళ షరాబంది, గుడా వెంకటేశ్వర్లు, చెరుకుపల్లి ఆంజనేయులు, పెట్టి రమేష్, చిలుకూరి సైదులు, చిలుకూరి జానకి రాములు, శ్రీరాం, శ్రీనివాస్, శ్రీరామ్, బాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు భరోసాను నింపిన మందులసామేల్



అడ్డగూడూరు: శనివారం రాత్రి కురిసిన వడగండ్ల వర్షానికి రైతులకు న్యాయం చేయాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మెన్ మందుల సామేలు అధికారులను కోరారు. ఆయన ధర్మారం గ్రామంలో ఆదివారం ఐకేపీ సెంటర్‌లో తడిసిన ధాన్యం రాసులను,వరిపొలంలో వడ్లురాలిన కౌలురైతు కత్తుల గంగులు పొలాన్ని పరిశీలించారు.అధికారులకు పోన్ చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మనోధైర్యంతో ఉండాలని, ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.

బియ్యం అందజేత



నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో ఇటీవల చనిపోయిన దాసరి బాలయ్య కుటుంబ సభ్యులను ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బోడ మహేష్ ఆదివారం పరామర్శించారు.50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమరేందర్‌రెడ్డి, గ్రామ శాఖఅధ్యక్షులు ఉమాశంకర్,ఉపసర్పంచ్ మొగులయ్య, నాయకులు నర్సింగారావు, వేణు, రామచంద్రయ్య ఆనంద, భిక్షపతి,ఎల్లయ్యకుమార్, వెంకటేష్,కిషోర్, కొమురయ్య, దేవేందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



నాగిరెడ్డిపల్లిలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం తెలుగుదేశం కార్యక్ర మాన్ని తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలిమినేటి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పార్టీ కార్యదర్శులు మనే సంజీవరావు, టీడీపీ మండలఅధ్యక్షులు ఎర్రబోయిన రమేష్‌యాదవ్ హాజరై, మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వంటి వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పించి పరిపాలనలో భాగం చేసి బలహీన వర్గాలకు రాజ్యాధికారం అందించిన పార్టీ టీడీపీ అన్నారు.ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నారెడ్డిపలిల్లో కార్యక్రమం చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో వనగంటి బాలకృష్ణ, బోడపట్ల ప్రభాకర్‌రెడ్డి, నేలపట్ల శంకరయ్య, షేక్ఇమామ్, పొన్నగంటి దానయ్య, సుక్కచంద్రయ్య, బోయ సురేష్, బోయశ్రావణ్, బొక్కరంగారెడ్డి, పొన్నాల రాంరెడ్డి, మద్దెలశంకరయ్య, కల్లూరి నవీన్ కుమార్, రేగుబీరప్ప, ఎనబోయిన కనకరాజు, బైరులక్ష్మయ్య, ధనుంజయ్, బాలు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసే పార్టీకి అండగా నిలవాలి

- డీసీసీబీ చైర్మెన్ మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరురూరల్

అభివృద్ధి చేసే బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని పటేల్‌గూడెంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు హాజరై సందర్భంగా మాట్లాడారు.9 ఏండ్లలో బీజేపీ ఏం అభివృద్ధి చేసిందో చూపించి ఓట్లు అడగాలన్నారు.60 ఏండ్లలో దేశంలో కాంగ్రెస్ ఏమి చేసిందో చెప్పాలన్నారు.వారు అధికారంలో ఉన్న రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు సీఎం కేసీఆర్ గడపగడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులగం పద్మ యాదిరెడ్డి,మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు పిక్క శ్రీనివాస్ ,నాయకులు జహంగీర్, రమేష్, ఐలయ్య, గణేష్ .ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేది ఎప్పుడు ?

నవతెలంగాణ-బీబీనగర్

మండలంలోని వరిధాన్యం కొనుగోలుకేంద్రాలు ఎప్పుడెప్పుడు ప్రారంభిస్తారని మండలవ్యాప్తంగా రైతులు ఎదురుచూస్తున్నారు.మండలంలో బునాదిగాని, బొల్లెపల్లి కాలువ, మూసీకాల్వ ద్వారా సాగునీరు అందడంతో వరి పంట అధికంగా దిగుబడి అవుతుంది.దీంతో మండలంలోని 34 గ్రామాలలో గాను రైతుల పండించిన ధాన్యాన్ని ప్రతి ఏటా ప్రభుత్వం ఐకేపీ,పీఏసీఎస్‌ల ద్వారా కొనుగోలుకేంద్రాల నుండి ధాన్యాన్ని సేకరిస్తుంది. కానీ ఈ యాసంగి(రబీ) పంటను రైతులు కోతలు కోసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి రోజులు తరబడి పడిగాపులు కాస్తున్నా గాని ధాన్యం కొనుగోలుపై ఇప్పటివరకు కలెక్టర్ నుండి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.సంబంధిత ప్రభుత్వ అధికారులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతుసంఘం నాయకులు, చొరవచూపి స్థానిక ఎమ్మెల్యేతో కలిసి కొనుగోలు కేంద్రాలు త్వరగా ఏర్పాటు చేయాలని రైతులు వాపోతున్నారు.రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలు అక్కడక్కడ పడుతున్నందున రైతులు భయాందోళనకు గురవుతున్నారు.ఆరు నెలలుగా కష్టపడి పండించిన ధాన్యాన్ని వరుణదేవుడు తడిసి ముద్దు చేస్తే తమకు దిక్కు ఎవరని రైతులు ఆందోళన చెందుతున్నారు.అకాలవర్షాలు పడితే ధాన్యాన్ని తడవకుండా కాపాడేందుకు ఎలాంటి అవకాశాలు లేవని ఇందుకు ప్రభుత్వం కూడా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని రైతులు ఆందోళన కు గురవుతున్నారు, కావున త్వరగా కేంద్రాల ప్రారంభించాలని కోరుతున్నారు.

మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా మండలవ్యాప్తంగా సుమారు 18 కేంద్రాలను ప్రతి సీజన్‌లో ఏర్పాటు చేస్తుంది.రైతులు గత సీజన్‌లో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలు కొండమడుగు, జమీలాపేట్, జైనపల్లి, గూడూరు, గొల్లగూడెం, ముగ్దుంపల్లి, రాయపహాడ్, మాదారం, గుర్రాల దండి, చిన్నరావుపల్లి, రుద్రవెల్లి, పల్లెగూడెం, మక్తతానంతరం, పడమటి సోమవారం, రాఘవపురం, ఆయా కేంద్రాలలో వరి ధాన్యాన్ని అధిక సంఖ్యలో రైతులు తీసుకువచ్చారు.అత్యధికంగా మాదారం, రాయపాడు, గొల్లగూడెం, సెంటర్ల వద్ద వందలసంఖ్యలో వరి ధాన్యం కుప్పలను రైతులు తరలించారు.రోజులు గడుస్తున్నా కొద్ది ధాన్యం కుప్పలు ఎక్కువ కావడంతో కొనుగోలు చేసే సమయంలో ఇబ్బందులు తలెత్తుతాయని కావున కొనుగోలను త్వరగా ప్రారంభించాలని మహిళా రైతులు ఆవేదన చెందుతున్నారు.ఇదే తరహాలో ఐకేపీ ఆధ్వర్యంలో మండలవ్యాప్తంగా ఏడు కేంద్రాలలో బ్రాహ్మణపల్లి, లక్ష్మీదేవిగూడెం, జంపల్లి, పెద్దపలుగుతండా, రామునుగుండ్లతండా, ఎర్రబెట్టితండా, అన్నంపట్ల, కేంద్రాల వద్ద రైతులు తమ ధాన్యాన్ని రాశులుగా పోసి ఎదురుచూస్తున్నారు. కావున అధికారులు తక్షణం స్పందించి కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభించాలని, కేంద్రాల వద్ద మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని,టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని రైతులు కోరుతున్నారు.

త్వరలో కొనుగోలుకేంద్రాలను ప్రారంభిస్తాం
పీఏసీఎస్ చైర్మెన్-మెట్టు శ్రీనివాస్‌రెడ్డి



వరిధాన్యం కొనుగోలుకేంద్రాలను మండలంలో త్వరలోనే ప్రారంభిస్తున్నాం. కేంద్రంలో వద్ద అన్ని మౌలికవసతులు కల్పిస్తాం. రైతులకు ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేస్తాం.కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు ప్రభుత్వ అన్ని రకాలుగా సిద్ధంచేసింది.మండల రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని బట్టుగూడెం, పిల్లాయపల్లి, వెంకిర్యాల, పెదరావులపల్లి, పోచంపల్లి, గ్రామాల్లో గల రైస్‌మిల్లులకు తరలిస్తాం. గత సీజన్ కంటే పంటదిగుబడి ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయి.

కేర్చిపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

వలిగొండరూరల్: మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామంలో సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు సహకారంతో ఉప్పల్‌లోని న్యూ లైఫ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.పలువురు వైద్య నిపుణులు సుమారుగా 250 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ హాస్పిటల్ సేవలు అభినందనీయమని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, న్యూ లైఫ్ హాస్పిటల్ చైర్మెన్ డాక్టర్ బాలకృష్ణ, ఎండి అనిల్‌కుమార్, ఇతర వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆహారభద్రత చట్టాన్ని పటిష్టం చేయాలి

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



ఆహార భద్రత చట్టాన్ని పటిష్టం చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ డిమాండ్ చేశారు.యాదగిరిగుట్ట పట్టణంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.ఆహార భద్రత చట్టాన్ని పటిష్టం చేయాలని, నిత్యాసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరారు.రోజురోజుకు నిత్యావసర వస్తువులు, గ్యాస్ ధరలను బీజేపీ ప్రభుత్వం పెంచడం వల్ల పేదలపై భారం పడుతుందని విమర్శించారు. పిల్లలు సరైన తిండి తినలేక పోవడం వల్ల పోషకాహారలేమితో దేశవ్యాప్తంగా లక్షలాది మంది పిల్లలు చనిపోతున్నారన్నారు.మరోపక్క 50 శాతం మంది మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారన్నారు. 2018లో 19 కోట్ల మంది ఆకలితో ఉన్న భారతీయుల సంఖ్య 2022 నాటికి 35 కోట్లకు పెరిగిందని ఆక్స్ఫామ్ నివేదిక పేర్కొందన్నారు.పేదలను ఆదుకోవాల్సినబీజేపీ ప్రభుత్వం కాకులను కొట్టి గద్దలకు వేసినట్టు కార్పొరేట్ సంస్థలకు రూ.15 లక్షల కోట్లను రాయితీలు ఇచ్చిందన్నారు.మరో పక్క కార్పొరేట్ పన్నును 30శాతం ఉంటే 22 శాతానికి తగ్గించారని ఆందోళన వ్యక్తం చేశారు.ఉపాధి హామీ కార్మికుల హాజరు నమోదు కోసం కేంద్ర ప్రభుత్వం నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం యాప్‌ను ప్రవేశపెట్టిందని, ఈ విధానం వలన కార్మికులు తమ వేతనాలను కోల్పోతున్నార న్నారు.దీన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేసి పట్టణాలకు విస్తరింప చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ఇంటి స్థలం ఉన్న వాళ్ళకి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 24, 25వతేదీలలో జరిగే రాష్ట్ర కమిటీ సమావేశాలలో మహిళల సమస్యలపై చర్చించి కర్తవ్యాలు తీసుకొని ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు.ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అట్టుపల్లి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-రామన్నపేట



హమాలీ కార్మికులకు ప్రభుత్వం వెంటనే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు.ఆదివారం మండలకేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో 24 మంది బజారు హమాలీ కార్మికులు ఏఐటీయూసీ నుండి సీఐటీయూలో చేరారు.వారికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం, ఐలూ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ఈ నెల 29 న కార్మిక శాఖ కార్యాలయం, హైదరాబాద్ లో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. హమాలీ కార్మికులు వృత్తి నిర్వహణలో ప్రమాదాలకు గురౌతున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.కార్మికుల సంక్షేమం కోసం భవన నిర్మాణ కార్మికుల తరహాలో హమాలీ కార్మికుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమా, ఇన్సూరెన్స్ సౌకర్యం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.55 ఏండ్లు పైబడిన వారందరికీ 6 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం బజార్ హమాలీ నూతన కమిటీని ఎన్నుకోన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ గోరిగే సోములు, నాయకులు గాదె నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బజార్ హమాలీ మండల నూతన కమిటీ ఇదే..

బజార్ హమాలీ నూతన మండల వర్కింగ్ ప్రసిడెంట్‌గా గొరిగె సోములు, అధ్యక్షులుగా ఎనుగు నర్సింహ, ప్రధానకార్యదర్శిగా మోటే అంజయ్య, ఉపాధ్యక్షులుగా మోటే మొగులయ్య, మోటె మదన్, సహాయ కార్యదర్శులుగా రేగు జంగయ్య, బెడిద మల్లేష్, కోశాధికారిగా మోటే బోలేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గంధమల్ల రిజర్వాయర్ ఉన్నట్టా.. లేనట్టా!

- మాజీ శాసనసభ్యులు డాక్టర్ కుడుదుల నగేష్



ఆలేరుటౌన్: ఆలేరు నియోజకవర్గంలోని ప్రతి ఎకరం మగాణిగా మార్చే, ప్రజల, రైతుల చిరకాల వాంఛ గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం, నియోజకవర్గం అభివృద్ధి పనుల్లో భాగంగా ఉన్నట్టా, లేనట్టా, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్,రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలకు తేల్చి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే, జెడ్పీ ఫ్లోర్‌లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ గంధమల్ల గ్రామంలో కొత్త ఇండ్ల నిర్మాణానికి గ్రామపంచాయతీ అనుమతులు ఇస్తున్నారని, ప్రాజెక్ట్ డిజైన్ మార్చుతున్నారని చెప్పడానికి ఇది నిదర్శనమన్నారు.గంధమల్ల ప్రాజెక్టు నిర్మాణం తో నియోజకవర్గంలోని రాజపేట, తుర్కపల్లి, ఆలేరు, గుండాల, యాదగిరిగుట్ట, మోట కొండూరు, ఆత్మకూరు, మోత్కూరు మండలాల్లో సాగు భూమి పెరుగుతుందన్నారు .యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.ప్రభుత్వం మొదటగా భారీ నీటి పారుదల శాఖచే గంధమల్ల ప్రాజెక్టు నిర్మాణం కోసం 9.28 టీఎంసీల కేపాసిటిగా నిర్ణయించింద న్నారు.దీనిని 4.28 మార్చారని , ఇప్పుడేమో ఒక టీఎంసీ గా మార్చేందుకు ప్రభుత్వ పెద్దలు కుట్రచేస్తున్నారని ఆరోపించారు. ఎందుగా ప్రాజెక్టు డిజైన్ చేసిన విధంగా , 9.28 కెపాసిటీతో వెంటనే గంధమాల ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించి ప్రభుత్వం ప్రజలకు జవాబుదారి తనంగా నిలవాలన్నారు. బస్వాపూర్ ప్రాజెక్టు ముప్పు బాధితులకు ప్రభుత్వం వెంటనే తగిన నష్టపరిహారం చెల్లించాలనుకోరారు. ధర్నాలు ,రిలే దీక్షలు చేస్తున్నారని అధికారులు, ప్రజా ప్రతినిధు లు వెంటనే స్పందించాలన్నారు. ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణాలలో 15 వేల కోట్ల రూపాయలు ముప్పు బాధితులకు, కాంట్రాక్టర్లకు చెల్లించాల్సి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వడం లేదని, నెలలో 15వ తేదీ దాటుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌస్, పల్లె సంతోష్, దూడల ఉదయ్, ఎండి బద్రు తదితరులు పాల్గొన్నారు.



నేటి యువకులే..కాబోయే నాయకులు

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

నేటియువకులే..కాబోయే నాయకులని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో భువనగిరి మండల యువజన విభాగ విస్తృతస్థాయి సమావేశం పట్టణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీకి యువజన విభాగం అత్యంత కీలకమైన విభాగమని తెలిపారు.యువజన నాయకులంతా కాబోయే లీడర్లు అని తెలిపారు.యువజన విభాగం సమన్వయంతో గ్రామంలో గల పెద్ద నాయకత్వంతో కలిసి పని చేయాలని తెలియజేశారు.నియోజకవర్గంలో ప్రతి యువజన నాయకుల్ని ఓటింగ్ ద్వారా ఎందుకు నేల చర్యలు తీసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.నియోజకవర్గ అభివృద్ధికి రూ.45 కోట్లు ఇచ్చిన సీఎం కేసీఆర్‌కు యువజన విభాగం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.



సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఆదివారం సీపీఐ(ఎం) నాయకులు మండలంలోని చిమిర్యాల గ్రామానికి చెందిన సురకంటి పాపమ్మకు ముఖ్యమంత్రి చెక్కు రూ.60 వేలను సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు తుమ్మల నర్సిరెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుర్వి కిరణ్, సుర్వి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



రెడ్లరేపాక గ్రామంలో కట్ట మైసమ్మ పండుగ

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలపరిధిలోని రెడ్ల రేపాక గ్రామంలో కట్ట మైసమ్మ పండుగ ఆదివారం ఘనంగా జరిగింది.గ్రామ వాసులంతా అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.తమ గ్రామ ప్రజలందరినీ చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేపాక అరుంధతి రమేష్‌రెడ్డి, రేపాక ప్రదీప్‌రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ నోముల మల్లేష్‌యాదవ్, దేశపాక సూర్యనారాయణయాదవ్, మాద శంకర్ గౌడ్, జంగంశంకర్, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్సై సైదిరెడ్డి సేవలు మరువలేనివి

- చౌటుప్పల్ ఏసీపీ ఉదయ్‌రెడ్డి

నవతెలంగాణ-భూధాన్‌పోచంపల్లి

ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని వారు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివనిచౌటుప్పల్ ఏసీపీ ఉదయ్‌రెడ్డి అన్నారు.ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఐ సైదిరెడ్డి వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.సైదిరెడ్డి ప్రజలకు నేనున్నానని ధైర్యాన్ని ఇచ్చి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పోచంపల్లి మండలంలోని రైతులకు ఉన్న సమస్యలను వారు చెప్పింది విని ఫీల్డ్ మీదికి వెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా ప్రయత్నం చేశారన్నారు.ఈ ప్రాంతంలో చాలా ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు.చౌటుప్పల్ సీఐ మహేష్ మాట్లాడుతూ స్టేషన్ అవర్లలో సిబ్బందిని ఇబ్బంది పెట్టకుండా వారికి పనులు చెప్పుకుంటూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికి మర్యాదపూర్వకంగా వారి సమస్యను విని ఆ సమస్యను అక్కడనే పరిష్కరించే విధంగా కోర్టు వెళితే సంవత్సరాలు సమస్య పరిష్కారం కాదని వారికి నచ్చజెప్పి సమస్యను పరిష్కరించే విధంగా ప్రయత్నం చేసి వారికి ఎంతో మేలు చేసిన వ్యక్తిని కొనియాడారు . నూతనంగా అబ్దుల్లాపూర్ మెట్టు నుండి బదిలీపై వచ్చిన ఎస్సై విక్రంరెడ్డి ఆదివారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై భాగ్యనాయక్, శ్రీనివాస్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈటల రాజేందర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-భువనగిరి



తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ శివసేన రెడ్డి పిలుపు మేరకు ఆదివారం జిల్లాకేంద్రం భువనగిరి పట్టణంలో ఎమ్మెల్యే ఈటలరాజేందర్ దిష్టి బొమ్మను యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దం వాసు దేవరెడ్డి ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పుట్ట గిరీష్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ ప్రజలలో ఆదరణ పొందుతుందనే బాధతో కాంగ్రెస్‌పై ,పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై బీజేపీ, ఆ పార్టీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అసత్యప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్ ఈరపాక నర్సింహ , యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ముచ్యాల మనోజ్, ఏనగండ్ల సుధాకర్ జిల్లా ప్రధాకార్యదర్శిలు కాకునూరి మహేందర్, జువ్వగని శ్రీధర్ గౌడ్, ఎండీ భూరాన్ కొల్లూరి రాజు, పిట్టల బాలరాజు, మైనారిటీ సెల్ నాయకులు ఎండీ బబ్లూ, నజీర్ భాయ్, రాఫీయుద్దిన్ గోరి, అందే నరేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి పట్టణంలోని 22వ వార్డుకు చెందిన వివిధ పార్టీల యువకులు బీఆర్ఎస్ భువనగిరి ఉపాధ్యక్షులు తాడెం రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు.వారికి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వా నించారు.పార్టీలో చేరిన వారిలో పెంబర్తి భీమేశ్వర్, పడిగల అనిల్‌కుమార్, భూషపాత మనీష్, బొట్టు నవీన్‌కుమార్, ఇటికల శివకుమార్ చీర శ్రీనివాస్, పెంబర్తి వంశీ, పుట్ట నవీన్‌కుమార్ లు ఉన్నారు. ఈ కార్యక్ర మంలో భువనగిరి పట్టణ అధ్యక్షులు ఏవీ కిరణ్‌కుమార్ మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్‌చైర్మెన్ చింతల కిష్టయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మాయ ప్రవీణ్‌కుమార్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, బండారు లోకేష్, పెంబర్తి సీతయ్య భూషపాక భిక్షపతి, సిరిపంగ సుభాష్, బండారు శివకుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా మట్టగజం వీరన్న

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన మట్ట గజం వీరన్నను బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షుడిగా నాతి మహేష్‌గౌడ్లను ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు కలెట్లట్లపల్లి ఉప్పలయ్య వారిరువురికి నియామకపత్రం అందజేశారు.అనంతరం మట్టగజం వీరన్న మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు.

కాంగ్రెస్ అనుబంధ మైనార్టీ సెల్ చైర్మెన్‌గా హఫీజ్

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గ మైనార్టీ సెల్‌చైర్మెన్‌గా మున్సిపల్ కేంద్రానికి చెందిన మహమ్మద్ హఫీజ్ ఎన్నికయ్యారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా హఫీజ్ ఆదివారం మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి,ఎంపీలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా చైర్మెన్ నిజాముద్దీన్, కాంగ్రెస్‌మండల అధ్యక్షులు నరేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ బలోపేతానికి పాటుపడ్తానన్నారు.

ప్రశాంతంగా 5వ తరగతి గురుకుల ప్రవేశపరీక్ష

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గంలోని సాంఘికసంక్షేమ,గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలలో ఆదివారం నిర్వహించిన ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించినట్లు ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు వైబీ.శ్యామలత,దుర్గాభవాని లు తెలిపారు.ఆదివారం మధ్యాహ్నం వారు మాట్లాడారు.ఒక్కో కేంద్రానికి 480 మంది విద్యార్థుల చొప్పున అలర్ట్ చేయగా సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో నేడు నిర్వహించిన అర్హత పరీక్షకు 442 మంది విద్యార్థులు హాజరుకాగా,38 మంది విద్యార్థులు అనివార్య కారణాల వల్ల గైర్హాజరయ్యారన్నారు.తమ పాఠశాలలో 92శాతంమంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని శ్యామలత తెలిపారు.కాగా సాంఘిక సంక్షేమ గిరిజన బాలికల పాఠశాలలో 480 మంది విద్యార్థులు అలర్ట్ చేయగా 206 మంది బాలురు 231 మంది బాలికలు కలిపి మొత్తంగా 437 మంది విద్యార్థులు ఈ రోజు పరీక్షకు హాజరయ్యారని ప్రిన్సిపాల్ దుర్గాభవాన్ని తెలిపారు.43 మంది విద్యార్థులు అనివార్య కారణాలవల్ల హాజరు కాలేకపోయారని తమ పాఠశాలలో 91 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని దుర్గ భవాని తెలిపారు. ఈ చివరివారం లేదా జూన్ మొదటి వారంలో ఈ పరీక్షా ఫలితాలు వెల్లడవుతాయన్నారు.పరీక్ష విజయవంతం కావడం సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులు పోలీసులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

ప్లీనరీని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నాగారం

ఈ నెల 25న జరిగే నియోజకవర్గస్థాయి ప్లీనరీని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కళ్ళేట్లపల్లి ఉప్పలయ్య అన్నారు. ఆదివారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని అంబయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ యరాల రామ్‌రెడ్డి, మండల నాయకులు కురం వెంకన్న, అంజయ్య దోమల బాలమల్లు, ఆంజనేయులు, మంచినీళ్ల మహేందర్, రాములు, చిప్పలపల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు బీఆర్ఎస్ ప్లీనరీ సమావేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పార్టీ నియోజకవర్గ స్థాయి ప్రతినిధుల ప్లీనరీ సమావేశం ఉంటుందని, సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం వారు విలేకర్లతో మాట్లాడారు.పార్టీ ప్లీనరీ సమావేశం మంగళవారం 25 న ఉదయం 10 గంటలకు వంగపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించబడుతుందన్నారు. నియోజకవర్గంలోని , అన్ని గ్రామాలలో గ్రామ అధ్యక్షుడి ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు పార్టీ జెండా ఎగురవేసి అందరూ కలిసి 10 గంటల వరకు ఫంక్షన్‌హాల్‌కు చేరుకోవాలని కోరారు .ఈ కార్యక్రమానికి పార్టీ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మార్కెట్ చైర్మెన్, పీఏసీఎస్ చైర్మెన్లు, డైరెక్టర్లు,పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ప్రపంచవ్యాప్తంగా వాసవిక్లబ్ సేవలు



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రపంచవ్యాప్తంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఎన్నో సేవలందిస్తుందని వాసవి క్లబ్ అధ్యక్షులు బెలిదే శ్రీనివాస్ అన్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పూలసెంటర్‌లో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంలో చికూరి శ్రీనివాస్, సుజాతల సహకారంతో బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలివేంద్ర కార్యక్రమానికి ఎంతో మంది దాతలు ముందుకొచ్చి సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మయ్య, కోశాధికారి బోనగిరి కృష్ణ, వెంపటి శబరినాథ్ ,యమా సంతోష్, మిట్టపల్లి రమేష్, శ్రీరంగం రాము, దేవరశెట్టి ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సినవసరం ఎంతైనా ఉందని ఎంపీ బడుగు లలింగయ్య యాదవ్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ పట్ల కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపుతుందని, కేంద్రం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈనెల 25వ తేదీన పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు జరుగుతాయని, కార్యకర్తలు అంతా సిద్ధంగా ఉండాలన్నారు. ఆయా గ్రామాల్లో జెండా ఆవిష్కరణ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నేరేడు చర్ల మున్సిపల్ వైస్ చైర్మెన్ శ్రీలత రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చిట్యాల అమర్నాథరెడ్డి, జక్కుల నాగేశ్వరరావు, గెల్లి రవి , అట్లూరి హరిబాబు, మంజుల, దొంతిరెడ్డి పద్మ, దొంగరి మంగమ్మ, ఓరుగంటి నాగేశ్వరరావు, వీర్లపాటి భాస్కర్, నస్మా అజ్మీర్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మహా మిన్న

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహామిన్న అన్ని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ సింగిరికొండ రవీందర్ అన్నారు.ఆదివారం అక్షయ తృతీయను పురస్కరించుకొని జిల్లాకేంద్రంలోని ఎంజీరోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద పేద ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షయ తృతీయ రోజు దానధర్మాలు చేస్తే శుభం కలుగుతుందన్నారు.వాసవి క్లబ్ ద్వారా ప్రతి అమావాస్యకు అన్నదానం చేయడంతో పాటు జిల్లా కేంద్రంలో వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చుటకు మూడు చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు మంచినీరుతోపాటు మజ్జిగ పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ క్లబ్ అధ్యక్షులు బెలిదె శ్రీనివాస్, తల్లాడ సోమయ్య, సింగిరికొండ కరుణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మహాత్మా బసవేశ్వర మహారాజ్ 890 జయంతి

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం శ్రీ మహాత్మా బసవేశ్వర మహారాజ్ 890జయంతి వేడుకలు నిర్వహించారు.తహసీల్దార్ రమణారెడ్డి బసవేశ్వర మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏఐకేఎంఎస్ జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఏఐకేఎంఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని లాల్ బంగ్లాలో అఖిలభారత రైతుకూలీ సంఘం డివిజన్ స్థాయి ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య పాల్గొని మాట్లాడారు. సూర్యాపేటలో నేడు, రేపు రెండు రోజులపాటు జరిగే ఏఐకేఎంఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలన్నారు. గత ఉద్యమాలను సమీక్షించుకొని భవిష్యత్ కర్తవ్యాలను నిర్దేశించుకొనుటకు జరిగే రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో, దేశంలో రాష్ట్రంలో రైతు కూలీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై అట్లాగే పాలకులు అవలంబిస్తున్న రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించడం, చేపట్టవలసిన ఉద్యమ కర్తవ్యాలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ జనరల్ కౌన్సిల్‌లో తెలంగాణలో అన్ని జిల్లాల నుండి రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో పాటు అనేకమంది ప్రతినిధులు హాజరవుతారని. రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులతో పాటు జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉదయగిరి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

నవతెలంగాణ-గరిడేపల్లి

డీసీఎం బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని పొనుగోడు గ్రామ శివారులో గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద ఆదివారం జరిగింది. ఎస్ఐ కొండల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కుతుబ్ షాపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు కారింగుల శ్రీను(45) గరిడేపల్లి వెళ్తున్న క్రమంలో సూర్యాపేట వైపు వెళ్తున్న ఏపీ37టీడీ 658 నెంబర్ గల డీసీఎం డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతు శ్రీను బైకును ఢీ కొట్టడంతో శ్రీను తలకు బలమైన గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతిచెందాడు. కాగా మృతునికి భార్య ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

అకాలవర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

అకాల వర్షాలు మరోసారి రైతులను నట్టేటా ముంచాయని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి మల్లెపాక సాయిబాబా,మండల అధ్యక్షులు గాజుల మహేందర్ అన్నారు.ఆదివారం మండల పరిధిలోని పలు పండ్లతోటలను,వరి పొలాలను,ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు.ఈ మేరకు చేతికొచ్చిన పంటను వడగండ్లు నేలపాలు చేశాయి,ఈదురుగాలులతో కురిసిన వర్షాలు తీరని నష్టాన్ని మిగిల్చాయన్నారు.కోతకు వచ్చిన వరి నేలకొరిగి పోగా,కల్లాలు,కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసుకున్న వడ్లు తడిసిపోయాయన్నారు.వాన నీటిలో కొట్టుకుపోయాయని,పక్వానికి వచ్చిన మామిడికాయలన్ని నేల రాలిపోవడంతో రైతులు ఆందోళనలో ఉన్నారన్నారు.షరతులు లేకుండా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని,వడగళ్ల వానకు నేలరాలిన వరిధాన్యానికి, మామిడి తోటల రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ,ఉద్యానవన శాఖ అధికారులు పర్యటించి, పంట నష్టాన్ని అంచనా వేసి, అధికారులకు పంపి రైతులకు నష్టపరిహారం అందేలా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప్పుల లింగయ్య, అంబటి రమేష్, నారాయణదాసు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

25న బీఆర్ఎస్ ప్లీనరీని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నాగారం

ఈ నెల 25న జరిగే నియోజకవర్గస్థాయి ప్లీనరీని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు కళ్ళేట్లపల్లి ఉప్పలయ్య అన్నారు.ఆదివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశాల మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో సమీక్షించుకొని కార్యకర్తలకు పిలుపునిస్తున్నామన్నారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా నాయకులు గుండగాని అంబయ్య, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ యారాల రాంరెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు కూరం వెంకన్న, అంజయ్య, దోమల బాలమల్లు, ఆంజనేయులు మంచినీళ్ల మహేందర్, రాములు,చిప్పలపల్లి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షునిగా వీరన్న

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన మట్ట గజం వీరన్నను బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షుడిగా నాతి మహేష్ గౌడ్లను ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కలెట్లపల్లి ఉప్పలయ్య వారిరువురికి నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం మట్టగజం వీరన్న మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సామాజిక ఆధ్యాత్మిక విప్లవకారుడు బసవేశ్వరుడు

ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

సామాజిక ఆధ్యాత్మిక విప్లవకారుడు బసవేశ్వరుడని ఎంపీపీ చింతా కవితరాదారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక ఆధ్యాత్మిక విప్లవకారుడు బసవేశ్వరుడు జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి మాట్లాడారు. నాటి సమాజంలో పేరుకుపోయిన వివక్షలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కాసాని వెంకటేశ్వర్లు, శెట్టి సురేష్ నాయుడు, ఎంపీటీసీ శంకరశెట్టి కోటేశ్వరరావు, నాయకులు గంటా శ్రీనివాసరావు, మహమ్మద్ సలీం,హస్సన్ అలీ, సీనియర్ అసిస్టెంట్ వెంకన్న,సైదులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి : మహాత్మ బసవేశ్వర జయంతి సందర్భంగా అనంతగిరి మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

28 రకాల సమస్యలపై కరపత్రం విడుదల

నవతెలంగాణ-వలిగొండ

వలిగొండ టౌన్ హైస్కూల్‌లో ఏజేఆర్ సేవా ఫౌండేషన్ వారి సహకారంతో సిటీ ఉచిత బస్‌పాస్, డిస్ట్రిక్ట్ పాస్ పంపిణీ కార్యక్రమంలో ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్‌పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేంద్ర మాట్లాడారు.వికలాంగులకు ధరల పెరుగుదలకు అనుగుణంగా వికలాంగుల పెన్షన్ రూ.10 వేలకు పెంచి ప్రతినెలా 5వ తేదీలోపు చెల్లించాలని కోరారు.వికలాంగుల నామినేట్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేందుకు ప్రత్యేక చట్టం చేయాలని పలు సమస్యలపై కరపత్రాన్ని వికలాంగులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల కుటుంబాలకు 250 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరారు. వికలాంగులకు సదరం సర్టిఫికెట్ కలిగిన వికలాంగులందరికీ బస్సు రైల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం ఉన్న రోస్టర్‌ను సవరించాలని, వికలాంగులకు స్వయం ఉపాధి కోసం నిరుద్యోగ వికలాంగుల కోసం ప్రతి మండలానికి 25 యూనిట్లు కేటాయించి రూ.5 లక్షలు ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు.ఆసరా పెన్షన్లు మంజూరుకు ఆదాయ పరిమితి నిబంధనను ఎత్తివేయాలి జీవో నెంబర్ 17ను వెంటనే రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగు నర్సింహ, వలిగొండ సహాయక కార్యదర్శి ఇంజమూరి స్వామి,పరకాల సుమన్, ఎలిమినేటి స్వామి,జి.శివకుమార్, లోడ ధనంజయ,బస్‌పాస్ ఇన్‌చార్జి టి. వెంకటేశం, రవీందర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- 25న పట్టణ ఆత్మీయ సమ్మేళనం
- ముఖ్య కార్యకర్తల సమావేశంలో

ఎమ్మెల్యే భాస్కరరావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు కోరారు. ఆదివారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య పరచాలని కోరారు. ఈనెల 25న పట్టణంలోని నందిపాడు బైపాస్ వద్ద ఉన్న శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్ లో పట్టణ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరోజు అన్ని వార్డుల్లో జెండా ఆవిష్కరణ చేసి అన్ని వర్గాల ప్రజలను పెద్ద ఎత్తున తరలించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదృష్ట చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, బిఆర్ఎస్ నాయకులు అన్న బీమోజు నాగార్జున చారి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, వింజం రాజేంద్రప్రసాద్, నల్లమోతు సిద్దార్థ, బంటు శ్రీను, మదర్ బాబా, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా బసవేశ్వరుడి జయంతి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

మహాత్మా బసవేశ్వరుడి జయంతి వేడుకలను నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నందికొండ కౌన్సిలర్ రమేష్ జి, చైర్పర్సన్ ప్రత్యేక సలహాదారుడు శరత్ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఆదాసు విక్రమ్, నిరంజన్, లక్పతి నాయక్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

నవతెలంగాణ-దేవరకొండ

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు తెప్పి కొట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. ఇంటింటికి సిపిఐ పోరు యాత్రలో భాగంగా 8వ రోజు ఆదివారం దేవరకొండ మండలంలోని పాత్లవత్ తండా, గుంటిబావి తండ, కొమ్మే పల్లి, గొల్లపల్లి, తాటికోల్, రెగళ్ళ తండ, మంగలోని బావి, చింతబావి, తెలుగుపల్లి, వైధోని వంపు, కాసారం, గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానావలంభిస్తుందని ఆరోపించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి చేయకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్యనాయక్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి , ఎండీ మైనుద్దీన్, తూమ్ బుచ్చి రెడ్డి, ఎస్ కనకాచారి, నూనె రామస్వామి, డి సుదర్శన్‌రెడ్డి, బోల్లే శైలేష్, వలమళ్ళ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

వినూత్న రీతిలో నిరసన

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు నియోజకవర్గ కేంద్రమైనప్పటికీ మునుగోడు మండలంలో విద్య, వైద్య సౌకర్యాలు లేక మునుగోడు మండల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, మునుగోడు మండల కేంద్రానికి చెందిన పందుల సూరన్న ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఫేస్ మాస్కు ధరించి వినూత్న నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గ కేంద్రమైన ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలతో పాటు వైద్య సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని మునుగోడు మండల ప్రజలు ధర్నాలు రాస్తారోకోలు చేపట్టినప్పటికీ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైన వంద పడకల ఆసుపత్రిని చౌటుప్పల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం దారుణమన్నారు. కేవలం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ మాత్రమే మునుగోడు మండలంలో నిర్మించి చేతులు దువ్వుకున్నారని ఆరోపించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి మునుగోడు మండలానికి విద్య వైద్య సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు

హక్కును కాల రాస్తే దేశంలో అగ్గిరాజేస్తాం

బీసీలపోరు బాటలో" జాజుల శ్రీనివాస్‌గౌడ్


నవతెలంగాణ-నల్లగొండ



బీసీల హక్కులను కాల రాస్తే దేశంలో అగ్గి రాజేస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం బీసీ కులగలను సాధన కోసం నల్లగొండ నుండి నడిగడ్డ వరకు చేపట్టిన బీసీల పోరుబాట జిల్లా సదస్సు ఆదివారం పట్టణంలోని ఎస్బిఆర్ గార్డెన్‌లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రారి రామరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి జనగణలో బీసీ కులగరణ చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గల్లి నుండి ఢిల్లీ వరకు దేశవ్యాప్తంగా పోరాటం చేస్తున్నామని తెలిపారు. బీసీ జనగణనపై బీజేపీ ప్రభుత్వం రెండు నాలుకల ధోరణితో వ్యవహరిస్తుందన్నారు. ఇకనైనా బీసీ జనగణన పై ప్రధానమంత్రి నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సదస్సులను సమావేశాలను, రథయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ, కార్యనిర్వాక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్, ముదిరాజ్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకల షాంకుర్మ, విద్యార్థి సంఘం రాష్ట్ర కేంద్ర అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సొల్లేటి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-డిండి



డిండి మండలంలోని చెర్కుపల్లి గ్రామానికి చెందిన మీసాల అంజయ్య కుమారుడు మీసాల అనిల్ ఎంబీబీఎస్ సీటు సాధించి మొదటి సంవత్సరం చదువుతున్నాడు. చదువుకొనేందుకు ఆర్థిక స్థోమత లేనందున చెరుకుపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వడ్త్యా రమేష్ నాయక్‌ను సంప్రదించంగా 50 వేల రూపాయలను ఆ నిరుపేద కుటుంబానికి అందించేశారు. ఈ కార్యక్రమంలో తూం వెంకటనారాయణరెడ్డి, వసుమతి, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, మల్‌రెడ్డి లక్ష్మమ్మ, మాజీ ఎంపిటిసి నక్క తిరుపతయ్య, గోరేటి నాగార్జున్, అడపాల తిరుపతిరెడ్డి, ముత్యాల శశిధర్ రెడ్డి, ఎన్ఎస్ యుఐ నియోజకవర్గ నాయకులు వడ్త్యా చైతన్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణానదిలో తెలంగాణ వాటా తేల్చని బీజేపీ

- సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ-మర్రిగూడ



కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కృష్ణా నదిలో తెలంగాణకు రావలసిన నీటి వాటాను తేల్చకుండా కుట్ర చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఆరోపించారు. ఈ నెల 20న చౌటుప్పల్ పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం చేపట్టిన మహా పాదయాత్ర నాలుగవ రోజు ఆదివారం మర్రిగూడ మండలం అంతంపేట, నామపురం, కొట్టాల, ఇందుర్తి, శివన్న గూడ, కుదభక్ష పల్లి గ్రామాలకు చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు.మొదట మండలానికి చేరుకున్న సిపిఐ పాదయాత్రకు గ్రామ శాఖ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన గ్రామాలలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.బిజెపి ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని దుయ్యబట్టారు.కార్పోరేట్ శక్తులకు బిజెపి ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నామాపురంలో గ్రామంలో ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి కన్వీనర్ కంచు కంట్ల సుభాష్ సిపిఐ పాదయాత్రకు ఘన స్వాగతం పలికి, నాయకులను శాలువాలతో సత్కరించారు. ఈ పాదయాత్రలో ఆర్.అంజయ్య చారి, బచ్చనగోని గాలయ్య, శ్రీనివాస్ బోలుగురి గురిజా, రామచంద్రం, బొలుగూరి నరసింహ, తీర్పారి వెంకటేశ్వర్లు, జగన్, బిక్షం రెడ్డి, ఎరుకల నిరంజన్ గౌడ్, బోడ అంజయ్య, ఆకుల రఘుమయ్య, జక్కలి అంజయ్య, రమేష్, బూడిది సురేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ పాదయాత్రకు సీపీఐ(ఎం) సంఘీభావం

కేంద్ర బిజెపి ప్రభుత్వం కృష్ణా నదిలో తెలంగాణ వంట తేల్చకుండా కుట్ర చేస్తుందని, మునుగోడు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికై సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర నాలుగవ రోజు ఆదివారం మర్రిగూడ మండలానికి చేరుకున్నా సందర్భంగా సిపిఐఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య పాదయాత్ర బృందం ఇందుర్తి గ్రామానికి చేరుకోగానే స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గడగోట్టి వెంకటేష్, ఏర్పుల శివ, నందిని, రజిని, శేఖర్, తదితరులు, పాల్గొన్నారు.



ప్లాంట్ లిఫ్ట్ వైరు తెగి కార్మికుడి మృతి

- ఫర్నిచర్ ధ్వంసం చేసిన గ్రామస్తులు
- న్యాయం చేయాలని ఆందోళన

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రమాదవశాత్తు రైస్ మిల్లులో ప్లాంట్ లిఫ్ట్ వైరు తెగి కిందపడి పోల శేఖర్ (22) ప్లాంట్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని యాదిరిపల్లి గ్రామానికి చెందిన పోల శేఖర్ గ్రామ శివారులో ఉన్న సూర్య రైస్ మిల్లులో ప్లాంట్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. యధావిధిగా ఆదివారం వీధిలో ఉన్న శేఖర్ ప్లాంట్ పై ఉండగా ఒక్కసారిగా లిఫ్ట్ వైరు తెగింది దీంతో పైనుంచి కింద పడ్డ శేఖర్ అక్కడికక్కడే మృతి చెందాడు రైస్ మిల్లు యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని గ్రామస్తులు కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైస్ మిల్లులో ఉన్న ఫర్నిచర్లను ధ్వంసం చేశారు. న్యాయం చేయాలని రైస్ మిల్లు ఎదుట ఆందోళన దిగారు. న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.


కేంద్రంపై పోరాటాలకు సిద్ధం కావాలి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

అమెరికా దేశంలోని చికాగో నగరంలో 8 గంటల పని దినానికై పోరాడి సాధించుకున్న హక్కుల్ని మళ్ళీ 12 గంటల పని దినాన్ని తీసుకొస్తున్న కేంద్ర ప్రభుత్వంపై దేశవ్యాప్తంగా బీఆంటీయూ పోరాటాలకు సిద్ధం కావాలని బీఆర్టియు రాష్ట్ర కార్యదర్శి ఎస్‌కే.బషీర్ పిలుపునిచ్చారు. నందికొండ పైలాన్ కాలనీ దొడ్డి కొమరయ్య భవన్‌లో మేడే కరపత్రాలను ఆదివారం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో మేడే ను పురస్కరించుకుని బి.ఆర్టియు జెండాలను ఆవిష్కరిస్తూ 11 గంటలకు హాలియా బస్టాండ్ నుండి మెయిన్ సెంటర్ వరకు వందలాది మంది కార్మికులతో ర్యాలీ నిర్వహించి సభను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ట్రై కార్ చైర్మెన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా నాయకులు గుజ్జుల కొండలు,టౌన్ అధ్యక్షులు గోవిందు, సీనియర్ నాయకుడు వెంకటేశ్వర్లు ఆనందపాల్,గడ్డమీది రవి,గుజ్జుల వెంకటేశ్వర్లు,నారాయణ,మోహన్ తదితరులున్నారు.

ప్లీనరీని విజయవంతం చేయండి

నవతెలంగాణ-దేవరకొండ



ఈనెల 25న దేవరకొండ పట్టణంలోని సాయిరమ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ప్లినరీని విజయవంతం చేయాలి అని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 25న నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామన గులాబీ జెండా ఎగరవేయాలన్నారు. ప్లినరీ సమావేశానికి ప్రతి గ్రామం నుంచి 25 నుంచి 30 మంది పార్టీ ముఖ్య నాయకులు హాజరుకావాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి, జడ్పీటీసీ మారుపాకుల సురేష్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దాస్రు, రాజినేని వెంకటేశ్వర్ రావు, లోకసాని తిరపతయ్య, ముత్యాల సర్వయ్య, దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, వెలుగురి వల్లపురెడ్డి, పట్టణ అధ్యక్షుడు పున్న వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మెన్లు పల్లా ప్రవీణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని స్పోర్ట్స్ భవనంలో స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డ్యాన్స్ సమ్మర్ క్యాంపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ వారు ప్రతి సంవత్సరం సమ్మర్ క్యాంపులు నిర్వహించడం అభినదనియమన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ, వేముల రాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమమహేష్, తౌఫిక్ ఖాద్రీ, బొడ్డుపల్లి కృష్ణ,ఇలియస్, చేరుపల్లి జయలక్ష్మి, ఎర్ర రాజు,, జగన్, శ్రీను, స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన గుత్తా అమిత్‌రెడ్డి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల పట్టణం శివారులో గల ముత్యాలమ్మ గుడిలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ గుత్తా అమిత్‌రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సాగు, తాగునీరు అందించిన ఘనత టీడీపీదే

నవతెలంగాణ-నల్లండరూరల్



టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆనాడు ఏఎంఆర్పీ ప్రాజెక్టు ద్వారా కనగల్లు మండలంలో పూర్తిగా సాగు, త్రాగునీరు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనని ఆ పార్టీ నల్లగొండ నియోజకవర్గం కోఆర్డినేటర్ ఎల్వి.యాదవ్ అన్నారు. ఇంటింటికి తెలుగుదేశం, సభ్యత్వం నమోదు కార్యక్రమం కనగల్ మండలంలోని శేరిలింగటం గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలు అలోచించి తెలుగుదేశం పార్టీని మరొకసారి ఆదరించి అభిమానించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరెళ్ల విజయ్ కుమార్, గుండు వెంకటేశ్వర్లు, బక్కతోల యిస్తారి, దోటి సైదులు, మహేశ్వరం గోపాల్, చెన్నగోని కాశయ్య గౌడ్, కన్నీబోయిన బిక్షం యాదవ్, పాలకూరి వీరయ్య, దాడి మధుసూదన్ రెడ్డి, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఈటల దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-మునుగోడు

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై ఇటీవల హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేసిన అనుచిత వ్యాఖ్యలు నిరసనగా ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మునుగోడు యువజన మండల కాంగ్రెస్ నాయకుడు నక్క వెంకన్న అధ్వర్యంలో ఈటెల రాజేందర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు సురిగి నరసింహ మాట్లాడారు. ఈటెల రాజేందర్ వ్యాఖ్యలను ఖండించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బొమ్మగొని అనిల్, శ్రీను, రాజు, గోసుకొండ స్వామి, దినేష్, కాటం వెంకన్న, సింగినేని శ్యామ్, జడిగెం సతీష్, మధు, చందు, రాకేష్, శ్రీశైలం, స్వామి, రంజిత్, నాగరాజు, వెంకటేశ్వర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేసిన నిరాధారమైన ఆరోపణలు ఖండిస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మెయిన్ సెంటర్‌లో రాజేందర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలంధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నకిరేకంటి శ్రీను మాట్లాడారు. తక్షణమే ఈటల రాజేందర్ రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు రాజేందర్‌ను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వేదాసు శ్రీధర్, మాజీ వార్డు సభ్యులు గుణగంటి రాజు, నాయకులు మేడబోయిన నాగరాజు, గంగారపు గణేష్, రవి, మహేష్, భాస్కర్, అనిల్, శివ, వినయ్, రమేష్ పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి యువకుడు, బాలిక మృతి

నవతెలంగాణ-దేవరకొండ

ఈతకు వెళ్లి యువకుడు, బాలిక మృతి చెందిన సంఘటన ఆదివారం దేవరకొండ పట్టణంలోని సంజయ్ కాలనీలో జరిగింది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ పట్టణంలోని సంజయ్ కాలనీకి చెందిన సంధగండ్ల లక్ష్మయ్య లక్ష్మమ్మ కుమారుడు నాగరాజు(25), నీల పాపయ్య యాదమ్మ కుమార్తె జ్యోతి(13) స్థానిక పీర్లబాయిలో ఈత కోసం వెళ్లి మృతి చెందారు. నాగరాజుకు ఈత వచ్చు, జ్యోతి ఈత నేర్చుకోవడానికి రోజు పోతూ ఉంటుంది. మెట్ల దగ్గర జ్యోతి ఈత కొడుతుండగా నాగరాజు ఏమి కాదని జ్యోతిని నీటిలోకి తీసుకెళ్లడంతో జ్యోతి నాగరాజు కూడా నీటిలో మునిగి మృతి చెందారు. నాగరాజు మేస్త్రి పని చేస్తుంటాడు. జ్యోతి 9వ తరగతి చదువుతుంది. కాలనీవాసులు ఇద్దరు మృతదేహాలను బయటకు తీసి దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గతంలో కూడా పీర్లబావిలో పడి చాలామంది చనిపోయారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-డిండి



డిండి మండలం రుద్రాయిగూడెం గ్రామంలో కడారి దుర్గాప్రసాద్ యాదవ్ -సరిత కుమారుని మొదటి పుట్టినరోజు వేడుకలలో ఆదివారం ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొని చిన్నారుని ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ డిండి మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వరరావు, పిఏసిఎస్ చైర్మెన్లు తూం నాగార్జునరెడ్డి, మాధవరం శ్రీనివాసరావు, యాదాద్రి ఇన్ఫ్రా చైర్మెన్ ముచ్చర్ల శ్రీకాంత్‌యాదవ్, మండల సీనియర్ నాయకులు దొంతినేని భగవంతరావు, డిండి మండల యూత్ అధ్యక్షులు మల్‌రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, బిచ్చు నాయక్, ఎర్రగుంటపల్లి సర్పంచ్ పేట రాధా వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

తేనేటి విందులో భీల్యా నాయక్

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు రహీం రంజాన్ పర్వదినం సందర్భంగా తమ ఇంట్లో ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమంలో ఆదివారం కేతావత్ భీల్యా నాయక్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మద్దేల కృష్ణయ్య, మాజి సింగిల్ విండో డైరెక్టర్ అంగిరేకుల జగదీశ్, ఇమ్రాన్, వహీద్, హైమద్ , శివ, జైపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

బొజ్జ లాల్‌రెడ్డి మృతి బాధాకరం

- ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

నవతెలంగాణ-డిండి



డిండి మండలం బ్రాహ్మణపల్లి గ్రామనికి చెందిన బొజ్జ లాల్‌రెడ్డి మృతి బాధాకరమని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం బ్రహ్మణపల్లి గ్రామంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ డిండి మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వరరావు, తవక్లాపూర్ పిఏసిఎస్ చైర్మెన్ తూం నాగార్జునరెడ్డి, డిండి పిఏసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు దొంతినేని భగవంతరావు, డిండి మండల యూత్ అధ్యక్షులు మల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బొజ్జ అలివేలమ్మ పర్వత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కోసం ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి కిష్టయ్య

నవతెలంగాణ-ఆలేరురూరల్

నవంబర్ 29 బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కేసీఆర్ అమర దీక్ష కూర్చున్నప్పుడు వారిని అరెస్టు చేయడంతో తెలంగాణ రాదేమో అనే ఉద్దేశంతో భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడకుంటే ఇంత పోరాటం చేసిన ఆంధ్రా పెత్తందారుల మోచేతి కిందికి వెళ్లాల్సి ఆలోచించి రాష్ట్రం కోసం ఆత్మహత్య చేసుకున్న గొప్ప వ్యక్తి పోలీస్ కిష్టయ్య అని ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, శాసనమండలి వైస్‌చైర్మెన్ బండ ప్రకాష్ అన్నారు. ఆదివారం మండలంలోని కొలనుపాక గ్రామంలో తెలంగాణ తొలి దశ ఉద్యమ అమరవీరుడు పోలీస్ కిష్టయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.ఆంధ్రా పెత్తందారులు తెలంగాణ రాష్ట్రాన్ని అడ్డుకుంటున్నారని తెలంగాణ కోసం ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పి రాసిపెట్టి ఎంతో ధైర్యంతో తన పిస్తోలుతో కాల్చుకొని చనిపోయిన తెలంగాణ అమరవీరుడు పోలీస్ కిష్టయ్య అన్నారు శ్రీకాంత్‌చారినే తొలి అమరివీరుడుగా గుర్తించారు తప్ప పోలీసు కిష్టయ్యను ప్రభుత్వం దృష్టికి అమరవీరుడుగా తీసుకెళ్లాలన్నారు.సీఎం కేసీఆర్ అందరూ చదువుకోవాలని ఉద్దేశంతో 1030 గురుకుల పాఠశాలను రాష్ట్రవ్యాప్తంగా స్థాపించారన్నారు.విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని ఉద్దేశంతో ఊరు ఊరికి పాఠశాలను ఏర్పాటు చేశారన్నారు.సబ్బండ వర్గాలకు సకల కులాలకు ప్రాధాన్యం ఇస్తున్న కేసీఆర్‌కు అని కులాల వారిని ఆదరిస్తూ చేయూతని అందిస్తూ సంపద పెరగాలని ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్, సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్,ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొలుపుల హరినాథ్, ఉపసర్పంచ్ మామిడాల అనిత అంజయ్య, వార్డు సభ్యులు తోడేటి నరేందర్,గుర్రాల బాలరాజు, సంఘం సొసైటీ అధ్యక్షులు గడ్డం సిద్ధులు, శంకరయ్య, గుర్రాల బాలకృష్ణ, సిద్ధిరాములు, చాడనాగరాజు, తలారి వెంకటేష్,మాటూరు నర్సింహులు, మహేందర్, రాజు, సోమరాజు, కర్నాకర్, నర్సయ్య, పాల్గొన్నారు.

విద్యలో మూఢనమ్మకాలు పెంచుతున్న బీజేపీ

నవతెలంగాణ-భువనగిరి

సీబీఎస్ఈ పదవ తరగతి పాఠ్యాంశం నుండి డార్విన్ సిద్ధాంతం తొలగించడం అంటే విద్యలో మూఢనమ్మకాలు పెంచడమేనని డార్విన్ సిద్ధాంతం తొలగింపును వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.విద్యారంగంపై బీజేపీ దాడి చేస్తుందని పాఠ్యాంశాన్ని తొలగించడాన్ని ఖండిస్తున్నామన్నారు.దేశంలో విద్యను మూఢత్వంలోకి నెట్టి విద్యలో కాషాయీకరణ పెంచే ప్రయత్నం జరుగుతుందన్నారు. డార్విన్ సిద్ధాంతం తొలగించడం లాంటి చర్యలు సైన్స్ పైన నమ్మకాన్ని తగ్గించడంలో భాగమేనని తెలిపారు. డార్విన్ పాఠాన్ని పునరుద్ధరణ చేయాన్నారు. సైన్స్ చరిత్ర లేకపోతే ఈ దేశానికి భవిష్యత్ లేదన్నారు.తొలగించిన పాఠ్యాంశాలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

నవతెలంగాణ-భువనగిరి

బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను మరింత పగల వద్దకు వెళ్లి వివరించాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కోరారు.ఆదివారం భువనగిరిలో నియోజకవర్గ ముఖ్య నాయకులు,కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అనేక అభివృద్ధి పనులు చేస్తూ రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెడుతున్నారని తెలిపారు.భువనగిరి నియోజకవర్గానికి అనేక నిదులు కేటాయించారని తెలిపారు.పార్టీ బలోపేతం కోసం ఇప్పటికే ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించామన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజపేట పట్టణ కేంద్రానికి చెందిన ఎర్రగుంట భాను ఇటీవల ఆత్మహత్య చేసుకొని మరణించాడు.వారి కుటుంబానికి బీజేపీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ ఆర్థికసహకారంతో రూ.5 వేలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దాచేపల్లి రాజు, కుమ్మరి లక్ష్మణ్, కొన్నె విజయ్, భూక్యా శ్రీనునాయక్, కాకళ్ల సిద్ధులు, సంగెం మధు, సాధనబోయిన శంకర్, ఎక్కలదేవి శ్రీహరి,దిడ్డి సత్యనారాయణ, అమ్మాపురం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా బసవేశ్వర జయంతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

శ్రీ మహాత్మా బసవేశ్వర 890 జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బసవేశ్వరుని చిత్రపటానికి అదనపు కలెక్టర్ దీపక్ తివారి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపేందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యాంసుందర్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా వీరశైవ బలిజ అధ్యక్షులు లింగప్ప, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు రావులరాజు, కొత్త బాలరాజు, అధికారులు పాల్గొన్నారు.

శ్రీ మహాత్మా బసవేశ్వరుని 890 వ జయంతి సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం భువనగిరిలో ఆదివారం మండల అధ్యక్షురాలు నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుబ్బూరు బీరు మల్లయ్య, ఎంపీడీవో గుత్తా నరేందర్‌రెడ్డి, ఎంపీఓ ఎం.అనురాధదేవి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కంచిమల్లయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : మహాత్మా బసవేశ్వర జయంతి ఉత్సవాలను పురపాలక సంఘంలో పురపాలక సంఘం వైస్‌చైర్మెన్ మొరిగాడి మాధవి వెంకటేష్ ఆధ్వర్యంలో మహాత్మా బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బేతిరాములు, సూపర్వైజర్‌సామి, జంగిటియాదగిరి, పోరెడ్డి ప్రసాదు, ఆలేటిలింగం, మురిగాడి రమేష్ , బాలకుమార్,ఎలుగల రవి, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

రామన్నపేట : విశ్వగురు శ్రీ మహాత్మా బసవేశ్వర స్వామి890 జయంతోత్సవ వేడుకలను వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘమ అధ్యక్షుడు మోకాళ్ళ వీరప్ప మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మఠంశశిధర్‌స్వామి, ఏనూతుల రమేష్, నాగప్ప, మోకాళ్ళ శివకుమార్, బాకూరిమల్లికార్జున్, శివ, ఆళ్లబాలకృష్ణ, పొగాకు కొండయ్య, గణేష్, గుండారపు శ్రీశైలం, మోకాళ్ళ అన్నపూర్ణ, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ధాన్యం కుప్పల పరిశీలన

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని పటేల్‌గూడెం గ్రామంలో సుమారు 200 వరి ధాన్యం కుప్పలను భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదివారం పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ రైతులను రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం తడిసిందా అడిగి తెలుసుకున్నారు.సమస్యను పరిష్కరించేందుకు కలెక్టర్ పమేలసత్పతితో ఫోన్‌లో మాట్లాడారు.ధాన్యం కొనుగోలుకేంద్రాలను వెంటనే ప్రారంభించి రైతుల సమస్యలు పరిష్కరించాలని సూచించారు.గన్నీబ్యాగుల కొరత, లారీల కొరత లేకుండా చూసుకోవాలన్నారు.తడిసిన ధాన్యాన్ని తేమ లేకుండా చూసుకొని ధాన్యం కొనాలన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య,ఎంపీపీ అశోక్, మండలఅధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, సర్పంచ్ పులగం పద్మయాదిరెడ్డి,ఎంపీటీసీ ప్రశాంత్, నాయకులు విక్రమ్,ప్రకాష్‌రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-అడ్డగూడూర్

మండలకేంద్రానికి చెందిన పెగడపల్లి వీరస్వామి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బాలెంల సైదులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్.వామనచారి, పెగడపల్లి విశ్వనాధం,రాజాపేట శోభన్‌బాబు, తుప్పతి బీరప్ప, నాగులపల్లి పాండు, కందుకూరి నరేష్, కందుకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.